TGTEL/25/A3750

... నిజమే ...


# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 53 నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ . శనివారం 10 జనవరి 2026 వెల 4:00

## హైదరాబాద్ వైపే ప్రపంచ చూపు







**రంగారెడ్డి , జనవరి 09 (నిజాయితి) :** తెలంగాణ ఫార్మా సక్సెస్ స్టోరీలో మరో పేజీ లిఖించబడిందనితెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రావిర్యాల ఈ సిటీలో సుజెన్ మెడికేర్ ప్రైవవేటు లిమిటెడ్ కంపనీ ఆధ్వర్యంలో ఐవి ఫ్లూయిడ్ తయారీ కేంద్రాన్ని శుక్రవారం శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు. దక్షణ భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆధునిక మిషనరీలతో చేపట్టిన ఫ్లూయిడ్ తయారీ కేంద్రం ద్వారా మొదటి అంచలోనే 300 మంది ఫార్మా టెక్నికల్ స్టాఫ్‌ను రిక్రూట్ చేసుకోవడం జరిగిందని, మరో రెండు అంచల్లో 600కు పైగా మార్కెటింగ్ స్కిల్డ్ స్టాఫ్‌ను రిక్రూట్ చేసుకోవడం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ విధంగా ప్రైవేటు రంగంలో తెలంగాణ నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించే పెటుట్బడి దారులకు పూర్తి స్థాయిలో తమ ప్రభుత్వ మద్దతు సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయని అనడానికి నిదర్శణమే ఈ రోజు ప్రత్యక్షంగా తాను, ఐటి మంత్రి శ్రీధర్ బాబు ఈ సటీకి వచ్చి ప్రారంభంలో పాల్గొనడం అని సిఎం రేవంత్ స్పష్టం చేశారు.

## నదీ జలాలపై వివాదాలు కాదు చర్చల ద్వారానే శాశ్వత పరిష్కారం.

### - పంచాయతీ కావాలా..? నీళ్లు కావాలా..? అంటే తెలంగాణకు నీళ్లే కావాలి"

నదీ జలాల విషయంలో పక్క రాష్ట్రాలతో వివాదాలను కోరుకోవడం లేదని, రాజకీయాలకు అతీతంగా చర్చల ద్వారా శాశ్వత పరిష్కారం సాధించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నదీ జలాలపై పంచాయతీ కావాలా..? నీళ్లు కావాలా..? అని అడిగితే తెలంగాణ రాష్ట్రానికి నీళ్లే కావాలని సీఎం పేర్కొన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలోని ఈ-- సిటీలో ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్ ప్రారంభోత్సవ సభలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ జల వివాదాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కృష్ణా జలాల హక్కుల సాధన పేరుతో రాజకీయ లబ్ధి పొందాలన్న ఉద్దేశం తమకు లేదని వివాదాలకన్నా సహకారమే ముఖ్యమన్నారు. పక్క రాష్ట్రాలతో అనవసర వివాదాలు, న్యాయస్థానాల్లో కేసులు వేసుకునే పరిస్థితి తెలంగాణకు అవసరం లేదని సీఎం స్పష్టం చేశారు. సమస్యలను ముఖాముఖి చర్చల ద్వారా పరిష్కరించుకోవడమే శాశ్వత మార్గమని తెలిపారు. అభివృద్ధి సాధించాలంటే పక్క రాష్ట్రాలతో సయోధ్య, పరస్పర సహకారం తప్పనిసరి అని పేర్కొన్నారు. నీళు నిధులు నియామకాలే సాధన లక్ష్యంగా తెలంగాణ ఉద్యమం కొనసాగిందని విద్యార్థులు, అమరుల త్యాగాలను గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందన్నారు.

### కృష్ణా ప్రాజెక్టులకు అడ్డంకులు వద్దు

కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన పాలమూరు--రంగారెడ్డి, కల్వకుర్తి, డిండి, ఎస్-ఎల్‌బీసీ, బీమా, నెట్టెంపాడు వంటి కీలక ప్రాజెక్టులకు ఎలాంటి అడ్డంకులు సృష్టించవద్దని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సీఎం విజ్ఞప్తి చేశారు. ఏపీ అభ్యంతరాల వల్ల పర్యావరణ, సీడబ్ల్యూసీ అనుమతులు ఆలస్యమవుతున్నాయని, కేంద్ర నిధులు కూడా నిలిచిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీని వల్ల రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడుతోందన్నారు.

### రైతుల ప్రయోజనాలే ప్రథమ లక్ష్యం

రాజకీయ ప్రయోజనాలకన్నా ప్రజలు, రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. నీటి వివాదాలపై తెలంగాణ శాశ్వత పరిష్కారమే కోరుకుంటోందని, పరస్పర సహకారంతో ముందుకు సాగితేనే సమస్యలు పరిష్కారమవుతాయని పక్క రాష్ట్రాల ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

పోర్టు కనెక్టివిటీకి పక్క రాష్ట్రాల సహకారం అవసరం పోర్టు కనెక్టివిటీ లేని తెలంగాణకు మచిలీపట్నం పోర్టుతో అనుసంధానం అవసరమని సీఎం తెలిపారు. ఇందుకోసం 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే, రైల్వే కనెక్టివిటీకి అనుమతులు కోరామని చెప్పారు. ఈ ప్రాజెక్టులు అమలు కావాలంటే పక్క రాష్ట్రాల సహకారం కీలకమన్నారు. అలాగే ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి తెలంగాణ సహకారం అవసరం ఉంటుందని, రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ముందుకు సాగాలని సూచించారు.

### తెలంగాణ రైజింగ్ 2047 విజన్

తెలంగాణ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ను గ్లోబల్ సమ్మిట్‌లో విడుదల చేశామని సీఎం వివరించారు. రాష్ట్రాన్ని క్యూర్ , ప్యూర్ , రేర్ మూడు విభాగాలుగా అభివృద్ధి లక్ష్యలను నిర్దేశించామని తెలిపారు. తెలంగాణ ప్రపంచంలోని జర్మనీ, జపాన్, దక్షణ కొరియా, న్యూయార్క్ వంటి ప్రాంతాలతో పోటీ పడే స్థాయికి చేరాలని సంకల్పించామని చెప్పారు.

### పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు

ఐటీ, ఫార్మా, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, డేటా సెంటర్ల రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రపంచ నగరాలతో పోటీ పడుతోందని సీఎం పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలంటే ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించడం అత్యవసరమన్నారు. పారిశ్రామిక, విద్యుత్, పర్యాటక, దేవాదాయ, వైద్య రంగాల్లో ప్రభుత్వం స్పష్టమైన పాలసీలు తీసుకొచ్చిందని తెలిపారు.

### హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ

1995 నుంచి 2025 వరకు మూడు దశాబ్దాల నిరంతర శ్రమ ఫలితంగా హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడుతోందని సీఎం చెప్పారు. జర్మన్ సాంకేతిక పరిజ్ఞానంతో దక్షణ భారతదేశంలోనే ఐవీ ఫ్లూయిడ్స్ తయారీకి సుజెన్ మెడికేర్ సంస్థ ఏర్పాటు కావడం అభినందనీయమని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## సింగోటం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు



**నాగర్‌కర్నూల్, జనవరి 09 (నిజాయితి) :** బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి , 15 నుంచి 21 వరకు లక్ష్మనర్సింహాస్వామి ఉత్సవాలు,

ఆలయ అర్చకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు,

తెలంగాణ,ఆంధ్ర,కర్ణాటక రాష్ట్రాల నుండి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి,

ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు.

ముందుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ బాదావత్ సంతోష్ లక్ష్మ నరసింహ స్వామిని దర్శించుకున్నారు.వేద పండితులు మంత్రికి ఆశీర్వాదములను అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు

శ్రీలక్ష్మనరసింహాస్వామి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సింగోటం శ్రీలక్ష్మనరసిహాస్వామి ఆలయ ఆవరణలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల నిర్వహణపై జరిగిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో కలిసి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ..అబశ్రీశ్రీఅబశ్రీశ్రీ. ఈనెల 15 నుంచి 21 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందుల్లేకుండా చూడాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటుచేయాలని పోలీస్ శాఖాధికారులను ఆదేశించారు. జాతరలో తాగునీటి, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్యం వంటి ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలను తీసుకోవాలన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని దీనిని దృష్టిలో, జిల్లా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా మంత్రి ఆదేశించారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుగంగా వ్యవహరించాలని ఏమాత్రం లోటుపాట్లు, పొరపాట్లు జరగకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి స్పష్టం చేశారు.జాతరకు తరలి వచ్చే భక్తుల సంఖ్యకు అనుగుణంగా జాతరలో అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు, సూచించారు. మంత్రి ఆలయ ఆదాయం ఖర్చులపై సమీక్షంచారు. ఆలయానికి నిధులు పెంపొందించే విధంగా ఆలయం సంబంధించిన అన్ని పనుల టెండర్లను ఆన్లైన్లోనే నిర్వహించాలని మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు

అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. రాయలసీమ భక్తుల కోసం నందికొట్కూర్ కర్నూలు నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను మంత్రి ఆదేశించారు. అవసరమైతే సోమశిల, మంచాలకట్ట వద్ద టూరిజం శాఖకు చెందిన చిన్న బోట్లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

రథోత్సవం రోజున ప్రతి గ్రామం నుంచి బస్సు నడపాలని.. కొల్లాపూర్ డిపో నుంచేగాక ఇతర ప్రాంతాల నుంచి అదనపు బస్సులు తెప్పించాలని సూచించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్సు ఎక్కువగా అందుబాటులో ఉంచాలని ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. జాతర మైదానంలో ఉన్న ముళ్లపొదలను తొలగించి శుభ్రం చేయాలని, గుండంలోని నీటిని ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలని చెప్పారు. కట్టపైన, కిందిభాగంలో విద్యుద్దీపాలను సమకూర్చాలని, జాతరలోని గుడారాల నిర్వహణను గ్రామపంచాయతీ సిబ్బంది చూసుకోవాలని డిపిఓ ను ఆదేశించారు. గుట్కా, గంజాయి తదితర మత్తు పదార్థాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా 3 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోనున్నట్లు తెలిపారు.తేరు రోజు అత్యధిక శాతం భక్తులు దర్శించుకుంటారని, అందుకు తగ్గట్లు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా తేరు జరిగే సందర్భంలో రద్దీ ఎక్కువగా ఉండటంతో దొంగతనాలు చైన్ స్నాచ్చర్స్ వంటి సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టిగా ఉంచాలని, సూచించారు. టూరిజం నుంచి ప్రత్యేకంగా ఐమాక్స్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

జాతర జరిగే రోజులు సంస్కృతిక శాఖ నుంచి కళాకారులను రాష్ట్రస్థాయి నుంచి కళాకారులను ఏర్పాటుచేసి విజయవంతం చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... సింగటం జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. జాతర రోజుల్లో ఆలయం వద్ద వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని జాతరలో భక్తులకు నీటి సౌకర్యం ఉండేలా ఆయా చోట్ల తాగునీటి వసతి కల్పించాలని తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతర సమయంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జాతరలో ఏ ఒక్క చిన్న సంఘటన జరగకుండా అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ భక్తులకు అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో

దేవాలయ ట్రస్ట్ చైర్మన్ ఆదిత్య లక్ష్మణ్ రావు , కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, డి.ఎస్.పి శ్రీనివాసులు, ఈవో రంగారావు, సింగోటం సర్పంచ్ ఆదిరాల యాదయ్య గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు శ్రీరాములు, ఉమా శంకర్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించి పట్టణ వీధుల్లో ప్రయాణించిన, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, జనవరి 09 (నిజాయితి) :** యువకులు రోడ్డు నియమ నిబంధనలు పాటించి వాహనాలను నడపాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, అన్నారు.

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, రోడ్డు భద్రతపై విద్యార్థులు, యువత అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,అన్నారు.

శుక్రవారం పోలీసు శాఖ, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నెల రోజుల జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి నాగర్ కర్నూల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించి వాహనాల ర్యాలీని పోలీస్ స్టేషన్ నుండి శ్రీపురం చౌరస్తా , అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో యువకులు, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, అజాగ్రత్తతో వాహనాలు నడపడంతో దేశవ్యాప్తంగా ప్రతి రోజుకు 3500 మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తూ, తమ కుటుంబ సభ్యులు, పెద్దలు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలని కోరారు. హెల్మెట్, సీటుబెల్ట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం జరిగే ప్రమాదం అధికంగా ఉందని తెలిపారు. యువత రోడ్డు ప్రమాదాల్లో మరణించడం వల్ల కుటుంబాలు తీరని దుఃఖానికి గురవుతున్నాయని, ఇది సమాజానికి కూడా పెద్ద నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. అలాగే మద్యం సేవించి లేదా మత్తు పదార్థాల ప్రభావంతో వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతుందని తెలిపారు. మద్యం, మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీయడమే కాకుండా కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని చెప్పారు. యువత నిషేధిత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షత ప్రయాణానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ....

ద్విచక్ర వాహనం కొనుగోలు చేసినప్పుడే తప్పనిసరిగా హెల్మెట్ కొనుగోలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు తీసుకురావాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు.

నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలో ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలకు సంబంధించి తనకు ఫోన్లు వస్తుంటాయని, వాటిని నివారించేందుకు యువకులు తప్పనిసరిగా రోడ్డు నియమ నిబంధనలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.

వ్యక్తిగతంగా కాకుండా జీవితాలను కుటుంబ ఆర్థిక వ్యవస్థలను రోడ్డు ప్రమాదాలు తీవ్రంగా నాశనం చేస్తాయని తద్వారా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు సీటు బెల్టు ధరించి వాహనాలను నడపాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సందర్భంగా కోరారు.

ఈ సందర్భంగా పాత్రికేయులకు ప్రజలకు ఉచితంగా హెల్మెట్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి చిన్న బాలు, డి.ఎస్.పి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, ఆర్టీవో నెంబర్ ఎద్దుల గోపాల్ రెడ్డి, రవాణా శాఖ అధికారులు అనుప్ రెడ్డి, మధు పోలీసు అధికారులు సంబంధిత శాఖల అధికారులు, పాత్రికేయులు యువకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**గుడ్లనర్వ గ్రామ పంచాయతీ వద్ద జాతీయ రోడ్డు సురక్ష, భద్రతా అభియాన్ పోస్టర్ అతికిస్తున్న స్థానిక పిఎల్‌వి అరుణ, కార్యదర్శి తదితరులు**



TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

## పవర్ సెక్టార్ ఉద్యోగులకు పెన్షన్ స్కీం అమలు చేయాలి - జాతీయ అధ్యక్షుడు మధుసూదన్‌జీ

**నాగర్‌కర్నూల్, జనవరి 09 (నిజాయితి) :** పవర్ సెక్టర్లు పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని పవర్ సెక్టార్ ఉద్యోగులకు కూడా అదే విధంగా పెన్షన్ స్కీం చెల్లించాలని జాతీయ అధ్యక్షుడు మధుసూదన్ జీ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ కేంద్రంలో భారతీయ మజ్దూర్ సంగ్ అనుబంధ సంస్థ అయిన తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ జెండా ఆవిష్కరణ మరియు రెండవ సారి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు మరియు రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులతోపాటు యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,ఈ రోజు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసుకున్న జండా ఆవిష్కరణ కార్యక్రమం మరియు డైరీ ఆవిష్కరణ కార్యక్రమం చేశారు, అనంతరం ఆల్ ఇండియా ఈపీఎఫ్ నాయకుడు మల్లేశం మాట్లాడుతూ ఈరోజు మనమందరం ఒకటిగా ఈ కార్యక్రమాలను జరుపుకోవడానికి ముఖ్య ఉద్దేశం మన సమస్యల పరిష్కారం, అసెంబ్లీ సాక్షగా పవర్ సెక్టార్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మాట నిలబెట్టుకుని కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఆయన కోరారు, అలాగే ఓల్డ్ పెన్షన్ స్కీమ్స్ ఎలాగైతే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉందో అలాగే పవర్ సెక్టార్ ఉద్యోగులకు కూడా అదే విధంగా పెన్షన్ స్కీం ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఒకవేళ ప్రభుత్వం మనల్ని విస్మరిస్తే కోర్టు ద్వారానైనా మనం పోరాటం చేసి మన హక్కులు సాధించుకుందామని ఈ సందర్భంగా ఆయన అన్నారు




# కల్వకుర్తిలో సంక్రాతి ముగ్గుల పోటీలు.

**కల్వకుర్తి, జనవరి 09 (నిజాయితి) :** సంక్రాంతి పండగ సందర్భంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు ఉప్పల వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలో ఈనెల 14న మహిళల కోసం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ పోటీలు సిల్వర్ జూబ్లీ క్లబ్ ప్రక్కన, మీ యాడ్స్ ఆఫీస్ ముందు నిర్వహించనున్నారు. పోటీల్లో విజేతలైన ఐదుగురు మహిళలకు మొదటి బహుమతిగా రూ.3,000 నగదుతో పాటు ఐదు పట్టుచీరలు, రెండవ బహుమతిగా ఐదుగురు మహిళలకు 2 వేలు నగదుతో పాటు ఐదు పట్టుచీరలు అందజేయనున్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు చీర బహుమతిగా ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.




# బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తాం

## కారు వాటర్ సర్వీసింగ్ లో ఓ బాలుడు. బైకు మెకానికు లో ఓ బాలుడు విముక్తి ఆపరేషన్స్ స్మైల్ ఎస్సై హనుమంత్ రెడ్డి.

**నాగర్‌కర్నూల్, జనవరి 09 (నిజాయితి) :** ఆపరేషన్ స్మైల్ 12 లో భాగంగా నాగర్ కర్నూల్ సబ్ డివిజన్ పరిధిలో నాగర్ కర్నూల్ , జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ బస్టాండ్ సమీపంలో కార్ వాస్ సెంటర్లో. మరియు బైక్ మెకానిక్ లో పనిచేస్తున్న ఇద్దరు బాల కార్మికులను. ఆపరేషన్స్ స్మైల్ ఎస్సై హనుమంత్ రెడ్డి. ఇద్దరూ బాల కార్మి కున్నీ విముక్తి కల్పించి నాగర్ కర్నూల్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు లక్ష్మయ్య, ప్రసన్న. ముందు హాజరు పరిచి.బాల కార్మి కున్నీ తల్లిదండ్రులకు యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసు లు నమోదు అవుతాయని హెచ్చరించారు. అదేవిధంగా షాప్ యజమానులకు లేబర్ ఆఫీసు నుండి పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేశారు. మరో బాలుడిపై జీడి ఎంట్రీ మరియు లేబర్ డిపార్ట్మెంట్ నుండి ఫైన్ విధించారు. . ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ స్మైల్ ఎస్సై హనుమంత్ రెడ్డి.కార్మిక అధికారి యాదగిరి. హెడ్ కానిస్టేబుల్ శేఖర్. మహిళా కానిస్టేబుల్ రియానా బేగం. కానిస్టేబుళ్లు యూసుఫ్. కోనేరు ఎన్జీవో ఆంజనేయులు. చైల్డ్ హెల్ప్ లైన్ రమేష్. తదితరులు పాల్గొన్నారు.




# 217 కుటుంబాలకు కళ్యాణలక్ష్మి- -షాదీముబారక్, 100 కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.

**నాగర్‌కర్నూల్, జనవరి 09 (నిజాయితి) :** నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన కళ్యాణ లక్ష్మ షాదీ ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ వేస్తారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్‌కర్నూల్ పట్టణం, మండలం, తాడూరు, తెల్కపల్లి మండలాలకు చెందిన 217 కుటుంబాలకు కళ్యాణలక్ష్మ--షాదీ ముబారక్, అలాగే 100 కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కళ్యాణలక్ష్మ--షాదీ ముబారక్ పథకాలు ప్రభుత్వ సంక్షమ పరిపాలనకు నిదర్శనమని అన్నారు. పేద కుటుంబాల్లోని అమ్మాయిల వివాహాలు తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో ఈ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి అమ్మాయి జీవితంలో వెలుగు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి అందేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఇప్పటివరకు దరఖాస్తు చేయని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, సమస్యలు ఎదురైతే తనను సంప్రదించవచ్చని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మండల-పట్టణ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన-మహిళా నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# వరంగల్ కమిషనరేట్‌లో లంచం కేసు కలకలం




**వరంగల్, జనవరి 09 (నిజాయితి) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో లంచం కేసు కలకలం రేపింది. కె.యు.సి. రక్షక భట నిలయంలో సబ్ ఇన్‌స్పెక్టర్ లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు.కేసులో నోటీసు జారీ, ఛార్జిషీట్ త్వరగా దాఖలు చేస్తానని హామీ ఇచ్చారు. జప్తు చేసిన వాహనాలు, మొబైల్ ఫోన్లు విడుదల చేస్తానని ఆశ చూపింపుఫిర్యాదుధారుని నుంచి రూ.15,000 లంచం తీసుకుంటున్న సమయంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న తెలంగాణ ఏసీబీ అరెస్టయిన నిందితుడు: ఎస్ఐ శ్రీకాంత్ (కె.యు.సి. రక్షక భట నిలయం) లంచం వసూలులో సహకరించిన ప్రైవేట్ డ్రైవర్ ఎం.డి. నజీర్‌ను కూడా అరెస్ట్ చేశారు.

కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్న తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు తెలిపారు. లంచం అడిగితే వెంటనే ఏసీబీకి సమాచారం ఇవ్వాలని సూచన చేశారు.

**టోల్ ఫ్రీ నెంబర్ 1064కు ఫోన్ చేయాలని విజ్ఞప్తి**
**వాట్సాప్: 9440446106**
**ఫేస్‌బుక్: తెలంగాణ ఏసిబి**
**ఎక్స్ (ట్విట్టర్): తెలంగాణ ఏసిబి**
**వెబ్‌సైట్: ఏసిబి.తెలంగాణ.జిఓవి.ఇన్**

TGTEL/25/A3750
... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
శనివారం, జనవరి 10, 2026

# ఎట్టకేలకు తెలంగాణలో ఆలయానికి రూ.35.19 కోట్లు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు

**జగిత్యాల జిల్లా :** తెలంగాణలోని ఆలయానికి టీటీడీ నిధులు ఇవ్వగా.. ఏపీ ప్రభు త్వం పాలనా అనుమతులు మంజూరు చేసింది. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి రూ.35.19 కోట్లతో మాల విరమణ మండపం, చత్రం నిర్మాణం కోసం టీటీడీ పాలకమండలిలో నిర్ణయం తీసుకోగా.. ఏపీ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ నిర్మాణాల కోసం టీటీడీ నిబంధనల ప్రకారం టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. కొండగట్టు ఆలాయానికి తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. అయితే ఈ ఆలయంలో సరైన వసతులు లేవని, అందుకే ఈ నిర్మాణాలు చేపట్టాలని ఆలయ ఈవో గతంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కోరారు. వెంటనే స్పందించిన ఆయన ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి, టీటీడీ దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.సాధారణంగా టీటీడీ నిబంధనల ప్రకారం.. వార్షిక ఆదాయం రూ.కోటి కంటే తక్కువ ఉన్న ఆలయాలకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం కుదరదు. అయితే కొండగట్టు ఆలయ ప్రాధాన్యత, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, టీటీడీ పరిధిలో లేకపోయినా దీనిని ఒక ప్రత్యేక కేసుగా పరిగణించారు. టీటీడీ ఇంజినీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి.. సుమారు 2,000 మంది భక్తులు




కూర్చోగలిగేలా మాల విరమణ మండపం, 96 గదులతో చత్రం (సత్రం) నిర్మాణం కోసం ఈ అంచనా వ్యయాన్ని రూపొందించారు. ఈ నిర్మాణాల వల్ల భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గతవారం కొండగట్టుఆలయానికి వెళ్లారు.కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే రూ.35.19 కోట్ల టీటీడీ నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన స్వయంగా భూమిపూజ చేశారు. కొండగట్టు ఆలయంలో అభివృద్ధి పనులను ప్రారంభించడం దేవుడి దయతోనే సాధ్యమైందన్నారు. తనకు కొండగట్టు పునర్జన్మనిచ్చిందని.. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి తాను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యంగా ఉందన్నారు. కొండగట్టు అంజన్న తనను కాపాడారని, అందుకే స్వామి పట్ల అపార భక్తితో, కృతజ్ఞతతో తన వంతు సేవ చేస్తున్నానన్నారు.గతంలో కొండగట్టు ఆలయానికి వచ్చినప్పుడు, భక్తుల సౌకర్యార్థం వసతి సముదాయం నిర్మించాలని కోరారన్నారు పవన్ కళ్యాణ్. ఈ విన్నపాన్ని ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టీటీడీ పాలకమండలి ముందుంచారని.. వారు దీనిని ఆమోదించడంతో ఈ నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ విషయంలో సహకరించిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోదీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుల సహకారంతో అంజన్న దేవుడి రుణాన్ని తీర్చుకున్నానన్నారు. కొండగట్టు అంజన్న విశ్వాంతర్యామి అని, ఆయనకు సేవ చేసుకునే అవకాశాన్ని గొప్ప అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అలాగే తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కోరిన విధంగా, ఇక్కడ గిరి ప్రదక్షణ వసతికి తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. తాను కూడా వచ్చి, ఆ పనుల్లో స్వచ్ఛందంగా పాల్గొంటానని చెప్పారు. కొండగట్టు అంజ్న ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కూడా ధన్యవాదాలు తెలిపారు పవన్ కళ్యాణ్.

# తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

**హైదరాబాద్, జనవరి 9:** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించారంటూ హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త టి.మధన్‌గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీజీపీ నియామక ఉత్తర్వులపై స్టే విధించడానికి నిరాకరించింది. రెగ్యులర్ ప్రాసెస్‌ను 4 వారాల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పూర్తిస్థాయి డీజీపీ నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. యూపీఎస్‌సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.




# గడువు ముగిసినా నివాసయోగ్యపత్రం - కానీ షరతులు వర్తిస్తాయి

**హైదరాబాద్, జనవరి 9:** నిర్ణీత గడువులోపు నివాసయోగ్యపత్రం(ఓసీ) పొందలేకపోయిన భవనాలకు ఉపశమనం కల్పించడానికి జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ.కర్ణన్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలను పాటించి ఇంటి నిర్మాణం చేపడితే ఆలస్యమైనా సరే ఓసీ జారీ చేయనున్నట్లు ఆయన వివరించారు. అందులో భాగంగా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల దరఖాస్తులను రెండు రకాలుగా విభజించి వాటికి సంబంధించి పలు మార్గదర్శకాలను గురువారం జారీ చేశారు. రెండు కేటగిరీల్లోనూ భవన నిర్మాణంలో ఉల్లంఘనలు గరిష్ఠంగా 10 శాతం మాత్రమే ఉండాలని, 18 మీటర్ల ఎత్తు వరకు అనుమతి తీసుకున్న భవనాలకు మాత్రమే ఈ నిర్ణయం వర్తించనుందని కర్ణన్ స్పష్టం చేశారు.మార్గదర్శకాలు ఇలా : భవన నిర్మాణ అనుమతి గడువు ముగిసిన తేదీ నుంచి రెండేళ్ల లోపు ఓసీ కోసం దరఖాస్తు చేసుకున్నట్లయితే పెండింగులోని నిర్మాణ అనుమతి రుసుము, లింకు రోడ్డు ఛార్జీలు, సీఆర్‌ఎంపీ ఫీజు, ఇతరత్రా అన్ని రకాల రుసుములతో వచ్చిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుంటారు. నిర్మాణ అనుమతి గడువు ముగిసిన తేదీ నుంచి రెండేళ్ల తర్వాత దరఖాస్తు చేసుకున్నట్లయితే దరఖాస్తు తేదీ నాటికి మొత్తం నిర్మిత విస్తీర్ణానికి వర్తించే అన్ని రకాల రుసుములు, ఛార్జీలు వసూలు చేస్తారు.నివాసయోగ్య పత్రం అంటే? ఇది భవనం సురక్షితమైనేదేనని, మున్సిపల్ కార్పోరేషన్? నిబంధనలను పాటించి నిర్మించిందని తెలిజేసే పత్రం. దీనిని తాగునీరు, విద్యుత్ కనెక్షన్లు పొందడానికి, మనకున్న ప్రాపర్టీని విక్రయించడానికి, రిజిస్ట్రేషన్ చేయడానికి ఇది తప్పనిసరిగా పరిగణలోనికి తీసుకుంటారు.




# రైతన్నలకు గుడ్ న్యూస్ కొత్త పథకాలు ప్రారంభం

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 9 :** గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన జీవిత లక్ష్యమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు.(శుక్రవారం) అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో రైతు మేళా కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ప్రకృతి వ్యవసాయ పథకాలను మంత్రులు ప్రారంభించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. దివంగత ఎన్టీఆర్ దీవెనలతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టులో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ డీపీఆర్‌లో లేదని ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో కెనాల్స్‌కు నిధులు మంజూరు చేశామని తెలిపారు.గోదావరి నీళ్లు వస్తాయి.బీఆర్‌ఎస్ పాలనలో మూలకిపడిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం పున:ప్రారంభోత్సవం చేశామని తెలిపారు. 350 మంది రైతులకు రూ.1.07 కోట్లు విలువైన యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా ప్రకృతి వ్యవసాయ పథకం ప్రారంభించినట్లు వివరించారు. వ్యవసాయ ఉద్యాన పామాయిల్ సాగుపై శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో అవగాహన సదస్సు నిర్వహించామని పేర్కొన్నారు. నాలుగో పంపు హౌస్ నిర్మాణంతో దమ్మపేట, అశ్వరావుపేట మండలాలకు గోదావరి నీళ్లు వస్తాయని వెల్లడించారు. ఆయిల్ ఫామ్‌లో అంతర పంటలుగా కోకూ, జాజి, వక్క, మిరియం, సాగుతో రైతులకు అదనపు లాభాలు వస్తాయని తెలిపారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.దేశానికే ఆదర్శంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.దేశానికే ఆదర్శంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ రంగంలో అగ్ర భాగాన ఉండాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు తమ ప్రభుత్వం పట్టుదలగా ఉందని పేర్కొన్నారు. సన్నకారు రైతులకు మేలు చేయాలని వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని చెప్పుకొచ్చారు. సంక్రాంతి పండుగ రోజు నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి 470 బిలియన్ డాలర్స్ వ్యవసాయ రంగం వాటా ఉండేలా తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ఉందని వెల్లడించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఉత్తమ కళాశాలగా నిలవాలని సూచించారు. పామాయిల్ సాగుతో రైతులకు మహర్దశ వచ్చిందని తెలిపారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.




# కేటీఆర్‌పై గజ్జెల కాంతం షాకింగ్ కామెంట్స్

**హైదరాబాద్, జనవరి 9:** మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పీసీసీ తెలంగాణ జనరల్ సెక్రెటరీ గజ్జెల కాంతం సంచలన ఆరోపణలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. దుబాయ్‌లో తన బినామీని చంపితే ఆధారాలు పోతాయని కేటీఆర్ భ్రమపడ్డారని గజ్జెల కాంతం ఆరోపించారు. నాలుగు రాష్ట్రాల్లో కేటీఆర్ మకాం వేసేవారని తెలిపారు. 2022 జనవరి 24న ఒక హీరోయిన్‌కు కేటీఆర్ రూ.100 కోట్లు ఇచ్చారని.. ఒక కాంట్రాక్టర్, జ్యువెలరీ షాప్ యజమాని అకౌంట్ నుంచి ఆ మొత్తాన్ని ట్రాన్స్‌ఫర్ చేయించారని సంచలన వ్యాఖ్యలు చేశారు.హీరోయిన్‌ను బెదిరించి మరీ.ముంబైలోని తాజ్ కృష్ణా హోటల్ 328వ గదికి ఒక హీరోయిన్‌ను పిలిపించి, రూ.35 కోట్ల 75 లక్షలతో విల్లా కొనిచ్చారని, ఆడి కారు కూడా బహుమతిగా ఇచ్చారని ఆరోపించారు. 2022 మార్చి 3న ఢిల్లీలోని లలిత్ హోటల్ 770వ గదికి.. మైసూర్‌అబ్రశ్రీలో షూటింగ్ చేస్తున్న హీరోయిన్‌ను బెదిరించి పిలిపించుకున్నారని, రూ.50 కోట్లు ఇస్తానని బెదిరింపులకు పాల్పడ్డారని తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్ కుటుంబం అమెరికాలో రూ.40 వేల కోట్లు, దుబాయ్‌లో రూ.25 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిందన్నారు. దాదాపు 30 వేల ఎకరాల భూములు దోచుకున్నారని ఆరోపించారు. కేటీఆర్‌కు ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఇవన్నీ అబద్ధాలని తన కొడుకుపై ప్రమాణం చేయగలరా అని గజ్జెల కాంతం నిలదీశారు.రాహుల్ కాలి గోటికి సరిపోరు.కేసీఆర్‌కు ఎన్టీఆర్, చంద్రబాబు రాజకీయ భిక్ష పెట్టారని.. దొంగ పాస్‌పోర్టులు సృష్టించిన చరిత్ర కేసీఆర్‌దేనని గజ్జెల కాంతం విరుచుకుపడ్డారు. ఎన్నికల కోసం జగన్‌కు రూ. 200 కోట్లు.. మహారాష్ట్ర, బీహార్, పంజాబ్, ఢిల్లీకి కోట్లాది రూపాయలను కేసీఆర్ పంపారన్నారు. అఖిలేష్ యాదవ్, కుమారస్వామికి కేటీఆర్ డబ్బులు పంపారని ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా, రాహుల్‌పై కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కుటుంబం వల్లే కేటీఆర్ మంత్రి అయ్యారని, రాహుల్ కాలి గోటికి కూడా కేటీఆర్ సరిపోరని వ్యాఖ్యానించారు.రాహుల్ గాంధీ కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసిందని, కేటీఆర్ కుటుంబం ఏం త్యాగం చేసిందని గజ్జెల కాంతం ప్రశ్నించారు. చట్టాలు, రాజ్యాంగంపై కేటీఆర్‌కు గౌరవం, జ్ఞానం లేదని, చరిత్ర తెలియదని విమర్శించారు. రాహుల్ గాంధీ కుటుంబానికి సొంత ఇల్లు కూడా లేదని.. కేటీఆర్ లాగా రాహుల్, రేవంత్‌లు దోచుకోలేదని గజ్జెల కాంతం పేర్కొన్నారు.



# చైనా మాంజా ప్రమాదం నాలుగేళ్ల చిన్నారికి తీవ్రగాయాలు

**జగిత్యాల జిల్లా, జనవరి9 :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో గుండెలను పిండేసే ఘటన చోటుచేసుకుంది. నిషేధిత చైనా మాంజా మరొకరిని తీవ్రంగా గాయపరిచింది. గాలిపటంతో ఆడుకుంటున్న ఓ చిన్నారి మెడకు.. మాంజా చుట్టుకోవడంతో గొంతు తెగి తీవ్ర రక్తస్రావమైంది. ప్రస్తుతం ఆ బాలుడు మృత్యువుతో పోరాడుతున్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపడమే కాకుండా.. నిషేధిత మాంజా విక్రయాలపై ప్రజల్లో తీవ్ర ఆందోళనను కలిగిస్తోంది.దుబ్బవాడలో విషాదంమెట్‌పల్లి పట్టణంలోని దుబ్బవాడ ప్రాంతానికి చెందిన శ్రీహాస్ (4) అనే బాలుడు తన ఇంటి ముందు ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో చైనా మాంజా ఒక్కసారిగా గొంతుకు చుట్టుకుంది. మాంజాను తీయబోతుండగా గొంతు తెగి తీవ్ర రక్తస్రావమైంది. గొంతు భాగంలో తీవ్రమైన గాయమవడంతో చిన్నారి గట్టిగా కేకలు వేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు రక్తపు మడుగులో ఉన్న బాలుడిని చూసి షాక్‌కు గురయ్యారు. వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఆపై మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.విషమంగా ఆరోగ్యం.నిజామాబాద్ ఆస్పత్రిలో బాలుడికి అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించారు. గొంతు భాగంలో లోతైన గాయం కావడంతో వైద్యులు దాదాపు 20 కుట్లు వేశారు. ప్రస్తుతం శ్రీహాస్ ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. బాలుడి పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ విషయం కుటుంబ సభ్యులు, స్థానికులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది.చర్యలు తీసుకోవాలి మెట్‌పల్లిలో శ్రీహాస్ గాయపడిన ఘటన అందరినీ ఆలోచింపజేస్తోంది. పండుగ పూట ఇళ్లలో విషాదం నింపే ఇలాంటి చైనా మాంజాలను వెంటనే బహిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. పోలీసులు వెంటనే స్పందించి మెట్‌పల్లి, పరిసర ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




# సింగోటం జాతర ,బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

**కొల్లాపూర్ :** నాగర్ కర్నూలు జిల్లా సింగోటంలక్ష్మనర్సింహస్వామి ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. ఈనెల 15 నుంచి 21 వరకు కొల్లాపూర్, శ్రీలక్ష్మనరసిం హస్వామి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆలయాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ , అధికారులతో కలిసి సందర్శించిన సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు . ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటుచేయాలని పోలీస్ శాఖాధికారులను ఆదేశించారు. జాతరలో తాగునీటి, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్యం వంటి ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రాయలసీమ భక్తుల కోసం నందికొట్కూర్ కర్నూలు నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను మంత్రి ఆదేశించారు. అవసరమైతే సోమశిల, మంచాలకట్ట వద్ద టూరిజం శాఖకు చెందిన చిన్న బోట్లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.రథోత్సవం రోజున ప్రతి గ్రామం నుంచి బస్సు నడపాలని, కొల్లాపూర్ డిపో నుంచేగాక ఇతర ప్రాంతాల నుంచి అదనపు బస్సులు తెప్పించాలని సూచించారు.




# క్యూలైన్లలో ఫ్యాన్లు నిమిషాల్లోనే దర్శనం

**మేడారం:** మేడారం ఖ్యాతి ఖండాంతరాలు దాటుతోంది. సమ్మక్క, సారల మ్మను దర్శించుకునేందుకు ఇక్కడికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ వస్తోంది. అయితే మన రాష్ట్రం నుంచే కాకుం డా దేశ విదేశాల నుంచి భక్తులు రావడంతో దానికి అనుగుణ ంగానే ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావించింది. దీనికోసం భక్తుల కోసం సౌకర్యాలు కల్పించేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించింది.వన దేవత సమ్మక్క, సారలమ్మ మహా జాతరలో భక్తుల కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తోంది. దేవతల దర్శనం పూర్తయిన భక్తులకు ఇబ్బం దులు కలగకుండా ఉండేందుకు ఈసారి క్యూలైన్‌ల నిర్మాణం వినూత్నంగా చేపడుతున్నారు. పది నుంచి ఇరవై నిమిషాల వ్యవధిలోనే దర్శనం జరిగేలా రూ.3 కోట్లతో జరగుతున్న క్యూలైన్ల నిర్మాణంపై ప్రత్యేక కథనం.తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో : ఇంత వరకు జాతర గద్దెల ప్రాంగణానికి కుడి, ఎడమ, వెనక వైపు క్యూలైన్లు ఉండేవి. కాగా ఈసారి కుడి వైపున్న వరుసలను తొలగించి స్మృతివనం నిర్మిస్తున్నారు. ఎడమ వైపు ఉన్న వాటన్నింటిని తొలగించారు. మొత్తం ఐదు వరుసలను నిర్మిస్తున్నారు. ఈ వరుసల్లో ప్రవేశించిన భక్తులు సమారు 750 మీటర్లు నడిచి, గద్దె ప్రాంగణానికి చేరుకుంటారు. మధ్య వరుసను పోలీసులు, వాలంటీర్ల కోసం వినియోగిస్తారు. దానికి కుడి వైపు ఉన్న రెండు, ఎడమ వైపు ఉన్న రెండు వరుసల్లో మాత్రమే భక్తులను అనుమతిస్తారు.వీటిపై నీడ కోసం తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో షెడ్లు నిర్మిస్తున్నారు. లైన్లలో వేచి ఉండే భక్తులు ఒత్తిడికి గురి ఖకుండా ఉండేందుకు ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. గతంలో భక్తులు ఒక వరుస నుంచి మరో వరుసలోకి వెళ్లేందుకు ఇనుప బొంగుల మధ్య కొంతం స్థలం ఉండేది. ఈసారి అలాంటి అవకాశం లేకుండా ఏర్పాట్లు చేశారు.వీఐపీల కోసం ప్రత్యేకంగా : దేశం లోని వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల గవర్నలు, ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులతో పాటు రాష్ట్రానికి చెందిన వేలాది మంది ప్రముఖులు దేవతలను దర్శించుకొనేందుకు మహా జాతరకు వస్తుంటారు. వీరందరికీ వీఐపీ దర్శనం అందేలా చేయడం అధికారులకు సవాల్?గా మారుతోంది. గతంలో వీఐపీల కోసం ప్రత్యేకంగా ఒక వరుస ఉండగా, పైరవీల కారణంగా తొలగించారు. ఈసారి మాత్రం మాస్టర్ ప్లాన్‌లో ప్రత్యేకంగా వీఐపీ వరుసను పక్కాగా ఏర్పాటు చేస్తున్నారు.సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 18న సాయంత్రం మేడారం వెళ్లనున్నారు. తర్వాత రోజు ఉదయం పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క ఇదివరకే వివరించారు. హనుమకొండ కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి పనుల సమీక్షకు హాజరైన మంత్రులు పలు వివరాలను వెల్లడించారు. రూ.251 కోట్లతో జాతర ఏర్పాట్లు, సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణం పునర్నిర్మాణం జరుగుతోందని, పనులు తుది దశలో ఉన్నట్లు పేర్కొన్నారు. సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.మాజీ సీఎంకు ఆహ్వానం : మేడారం సమ్మక్క - సారలమ్మ మహా జాతరకు రావాల్సిందిగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్?ను రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రులు సీతక్క, కొండా సురేఖలు గురువారం ఆహ్వానించారు. ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మంత్రులను కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. మంత్రులు జాతర ఆహ్వాన పత్రికను ఆయన?కు అందజేశారు. తమ ఇంటికి విచ్చేసిన మహిళా మంత్రులకు కేసీఆర్? ఆత్మీయంగా స్వాగతం పలికారు. కేసీఆర్? - శోభ దంపతులు పసుపు, కుంకుమ, తలంబ్రాలు, వస్త్రాలతో సంప్రదాయ రీతిలో మంత్రులను సత్కరించారు. వారు అందించిన విందును స్వీకరించిన మంత్రులు, పరస్పర యోగాక్షమాలు తెలుసుకుని హైదరాబాద్?కు బయలుదేరారు.



# జీవించి ఉన్న మేక నుంచి రక్తం సేకరణ కేసు నమోదు

**మేడ్చల్, జనవరి 9:** జంతువుల నుంచి రక్తం సేకరణ వ్యవహారంలో పోలీసులు కేసు నమోదు చేశారు. ఘట్‌కేసర్ జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ వాణి ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. మూగ జీవుల నుంచి రక్తం తీసేందుకు ఎలాంటి అనుమతి పొందలేదని పోలీసులు గుర్తించారు. సోను మటన్ అండ్ చికెన్ షాప్‌పై బీఎన్‌ఎస్ 223తో పాటు ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాల్టీ ఆఫ్ యానిమల్స్ యాక్ట్ (పీసీఏఏ) కింద కేసు నమోదు చేశారు పోలీసులు. ఈ వ్యవహారంపై వెటర్నరీ అధికారులు ఇచ్చిన నివేదికను జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ పరిశీలించారు.కాగా.. సోను మటన్ షాప్‌లో జీవించి ఉన్న మేక నుంచి రక్తం సేకరించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈనెల 4న నాగారంలోని సోను మటన్ షాపుపై కీసర పోలీసులు దాడులు చేయగా.. 130 ప్యాకెట్ల మేకల రక్తం లభించింది. మేకల నుంచి రక్తాన్ని సేకరిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఈ రక్తాన్ని కాచిగూడలోని సీఎన్‌కే ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్ పోర్ట్స్ సంస్థకు తరలించి.. అక్కడి నుంచి లేబొరేటరీల్లో ప్లేట్ లెట్ల తయారీకి వినియోగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ 'గోట్ బ్లడ్ మాఫియా' ఎటువంటి వైద్య ప్రమాణాలు పాటించకుండా మేకలు, గొర్రెల నుంచి అక్రమంగా రక్తం సేకరించి, దాన్ని ప్లేట్ లెట్ల తయారీకి తరలిస్తుండటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.



శనివారం,
జనవరి 10, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# ప్రాజెక్టుల్లో మునిగిపోతున్న నిర్వాసిత జీవితాలు

పోలవరం కావచ్చు...మల్లన్న సాగర్ కావచ్చు లేదా కొండపోచమ్మ సాగర్ కావచ్చు లేదా..గతంలో గంగవరం పోర్టు కావచ్చు..ప్రాజెక్టులు ఏవైనా త్యాగం ప్రజలది, భోగం కార్పోరేట్లది అవుతోంది. వేలకోట్లు పెట్టి ప్రభుత్వాలు కట్టించే ప్రాజెక్టులు సైతం కార్పోరేట్లకు ధారదత్తం చేస్తున్నారు. భూముల సేరణ, ఇళ్లను సేకరించడం తరవాత వారికి కబుర్లు చెప్పడం ఆ తరవాత వారి త్యాగాలను మరచిపోతున్నారు. గంగవరం పోర్టు కోసం త్యాగం చేసిన మత్స్యకారులు రోడ్డున పడ్డారు. పోర్టును పొందిన ఆదానీ ఒడ్డున పడ్డారు. ఇలా ఏ ప్రాజెక్టు తీసుకున్నా ఇదే చరిత్ర కనిపిస్తుంది. ఘనత వహించిన తెలంగాణ వల్లభుడు కెసిఆర్ హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు భూములు ఇచ్చి, ఊర్లను త్యాగం చేసిన వారు ఆగమయ్యారు. కెసిఆర్, ఆయన అనుయాయులు పొలాలు మాత్రం పచ్చగా తడుస్తున్నాయి. తాజాగా అమరావతి రాజధాని కోసం లక్ష ఎకరాలు సేకరిస్తున్నారు. అయినా పాలకులు భూదాహం తీరడం లేదు. అమరావతిలో భూమి తీసుకున్న రైతులకు అరకొరగానే పరిహారం అందించారు. ప్లాట్లను సక్రమంగా అందించలేదు. బహిరంగంగా వారిపై ప్రశంసలు కురిపించడం తప్పవారికి లబ్ధి చేకూర్చడం లేదు. ఇంకా ప్లాట్ల కోసం అక్కడి రైతులు పాట్లు పడుతూనే ఉన్నారు. తాజాగా రెండోదఫా భూసేకరణ మొదలయ్యింది. ఈ అభివృద్ధి ఏ ప్రజల కోసమన్నది పాలకులు ఆలోచన చేయాలి. ప్రజలను ముంచి చేసే పనులు మంచి ఎలా అవుతాయి. పోలవరం సంగతి చూస్తే అక్కడి నిర్వాసితులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇలా దేశవ్యాప్తంగానే కాదు... తెలుగు రాష్ట్రాల్లో ఘనత వహించిన పాలకులు రైతులను నట్టేట ముంచుతున్నారు. పోలవరంలో సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, పునరావాసం లభించని దుస్థితి ఇప్పటికీ కొనసాగడం అత్యంత విచారకరం.ప్రాజెక్టు పూర్తయి అన్ని ప్రాంతాలకు నీరు అందించడం మునక ప్రాంతంలో 1.20 లక్షల కుటుంబాలు



ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమైతేనే సాధ్యమవుతుంది. నిర్వాసితులకు భూమికి భూమిగానీ, ఇల్లు కట్టించడంగానీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుగానీ జరగలేదు. కట్టించిన కాలనీల్లో వర్షం వస్తే ఇళ్లు కారుతున్నాయి. శ్మశానాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటివేవీ లేవు. 1986లో ఒకసారి, 2022లో మరోసారి వచ్చిన వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలిస్తే మునక ప్రాంతంలో జరిగిన కాంటూరు సర్వే, తరువాత చేపట్టిన లైడార్ సర్వే ఏదీ వాస్తవాలను వెల్లడించడం లేదని రుజువైంది. తాజాగా నిర్వాసితుల బ్యాంకు ఎకౌంట్లలో జమచేస్తున్న పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ 2017కు ముందు అంచనాల ప్రకారం నిర్ణయించినవి కావడం గమనార్హం. 2017 తర్వాత డ్యామ్ అంచనాలు రెండుసార్లు సవరించారు కానీ నిర్వాసితులకు మాత్రం పాత ప్యాకేజిలే! పెళ్లయిన యువతులకు పునరావాస ప్యాకేజీ ఇవ్వడం లేదు. పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా ప్యాకేజీ అమలు చేయాలి కదా! నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించినా అది అమలుకు నోచుకోలేదు. ఈ ప్రభుత్వం అయినా ప్యాకేజీ తాజా ధరలకు అనుగుణంగా సవరించి పెంచి ఇస్తుందేమోనని నిర్వాసితులు ఆశిస్తున్నారు. కానీ



ముఖ్యమంత్రి చంద్రబాబు వాటి ఊసే ఎత్తుకోలేదు. పర్యటనలో డ్యామ్ నిర్మాణ పనులను ఆమూలాగ్రం పరిశీలించిన ఆయన ముంపు ప్రాంతాలను, పునరావాస కాలనీలను కూడా సందర్శిస్తే బాగుండేది. అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటే వాటిని సత్వరం పరిష్కరించడానికి, అనేక అవకతవకలను, సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడానికి అవకాశం వుండేదని ప్రాజెక్టు బాధితుల భావన. వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల్లోగా అంటే మార్చి నెలకల్లా పోలవరం ప్రాజెక్టు జాతికి అంకితం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేయడం లేదు. తీయని మాటలు తప్ప చిత్తశుద్ధ ఇకానరావడం లేదు. జలయజ్ఞంలో పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదించినపుడు ఒకటే దశ. కానీ రాష్ట్ర విభజన చట్టం దాన్ని జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనడంతో నిర్మాణ బాధ్యత కేంద్రానిదయ్యింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మొదటంతా కేవలం ఇరిగేషన్ కాంపొనెంట్ మాత్రమే బాధ్యతని, అంటే డ్యాం, ప్రధాన కాలువల నిర్మాణమేనని బుకాయించి, పునరావాస పునర్నిర్మాణ విషయాన్ని దాటవేస్తూ వచ్చింది. ఆ తరువాత ప్రాజెక్టును రెండు దశలుగా మార్పించింది. డ్యాం 41.15 మీటర్ల ఎత్తు వరకు మొదటి దశగానూ, పూర్తి రిజర్వాయర్ మట్టం 45.72 మీటర్లు రెండోదశ అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీలు మారినా అప్పుడు, ఇప్పుడూ కేంద్రం కనుసన్నల్లో నడుచుకుంటున్నవే కనుక తలాడించాయి. అయితే, డ్యాం నిర్మాణం విషయంలో మాత్రం ఇది వర్తించదనీ, నిర్మాణం మొత్తం ఒకటిగానే పూర్తవుతుందని అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రులు చెబుతున్నారు. కాబట్టి నిర్వాసితులను పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా రిజర్వాయర్‌లో నీరు నింపి వెళ్లగొట్టడానికే ఈ కుట్ర. అందుకనే దశలవారీ కాకుండా పూర్తి ఎత్తు వరకూ ఆర్ అండ్ ఆర్ మొదట పూర్తి చేశాకనే ప్రాజెక్టు నిర్మాణం అని నిర్వాసితులు ఘోష పెడుతున్నారు. మొదటి దశకు సంబంధించిన 41.15 మీటర్ల పరిధిలోని నిర్వాసితులకు 2027 జనవరికల్లా పునరావాసం పూర్తి చేయనున్నట్లు బుధవారంనాడు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ లెక్కలు చూసినా మొదటి దశకు సంబంధించిన ఆర్‌అండ్‌ఆర్ అమలు సైతం ఇంకా ఆమడదూరంలో వుందని తేటతెల్లమవుతోంది.డయాఫ్రం వాల్‌ను నాణ్యంగా నిర్మించనందున వరదలకు దెబ్బతిన్నది. విదేశీ నిపుణులు సైతం దీన్ని నిర్ధారించారు కానీ వారిచ్చిన నివేదికను బహిరంగపర్చలేదు. మరమ్మతులకు అదనంగా రూ.900 కోట్లు ఇచ్చారేతప్ప డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కారణమైన కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. నిర్మాణంలో అవకతవకలను సరిచేయడానికి భవిష్యత్‌లో డ్యాం భద్రతకు అవసరమైన చర్యలను పారదర్శకంగా తీసుకోవాలి. కానీ డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కనిపెట్టలేక పోయారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అవుతోందని సిఎం చంద్రబాబు చెప్పారే తప్ప అందుకు కారణమైన కాంట్రాక్టర్, ఆనాటి పనులు సర్టిఫైచేసిన ఉన్నతాధి కారులు, గత ప్రభుత్వంలో ఈ అంశాల్లో నిర్ణయాలు చేసినవారిపై ఎలాంటి చర్యలనూ వెల్లడించలేదు. ఇప్పటికైనా ముందు నిర్వాసితులను ఆదుకోవాలి. దుబారా హెలికప్టర్ ఖర్చులు తగ్గించుకుని వారికి న్యాయం చేయాలి.

# ప్రశాంతంగా ముగిసిన ఉత్తర ద్వార దర్శనం

**దర్శనాలపై దాదాపు 93 శాతం భక్తులు సంతృప్తి**

**స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 7.83 లక్షలు**

**శ్రీవారి హుండీ ఆదాయం రూ.41.14 కోట్లు రాక**

**మీడియా సమావేశంలో టిటిడి ఛైర్మన్, ఇవోలు వెల్లడి**

**తిరుమల,జనవరి9:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించిన వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ చేసిన ఏర్పాట్లపై భక్తులు విశేష సంతృప్తి వ్యక్తం చేసినట్లు టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శనాలు విజయవంతం కావడంతో ఆయన టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరిలతో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శుక్రవారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించారు.స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులందరూ కూడా టీటీడీ కల్పించిన సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏఐ సహకారంతో ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని పర్యవేక్షిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా టోకెన్ లేని భక్తులకు కూడా వేగవంతంగా దర్శనం చేయించామని అన్నారు. వైకుంఠ ద్వార దర్శనాలపై దాదాపు 93 శాతం మంది భక్తులు సంతృప్తి చెందారని అన్నారు. ఈ పది రోజుల్లో స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 7.83 లక్షలు అన్నారు. గత వైకుంఠ ద్వార దర్శనాల్లో 6.83 లక్షల మంది దర్శించుకోగా ఈ ఏడాది లక్ష మంది భక్తులకు అదనంగా దర్శనాలు జరిగాయన్నారు. జనవరి 2వ తేది శుక్రవారం రోజు అయినప్పటికీ రికార్డు స్థాయిలో 83 వేల మంది భక్తులకు దర్శనం కల్పించామని అన్నారు. జనవరి 3వ తేది శనివారం అత్యధికంగా దాదాపు 89 వేల మందికి దర్శనం జరిగిందన్నారు. అందుబాటులో ఉన్న 182 గంటల దర్శన సమయంలో 164 గంటల సమయం సామాన్య భక్తులకు కేటాయించడంతో సామాన్య భక్తుల్లో ఆనందం కలిగిందన్నారు. పది రోజుల్లో శ్రీవారి హుండీ ఆదాయం రూ.41.14 కోట్లుగా తెలిపారు. భక్తులకు విక్రయించిన శ్రీవారి లడ్డూల సంఖ్య 44 లక్షలు అన్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 10 లక్షల లడ్డూలు అదనంగా విక్రయం జరిగిందన్నారు. దాదాపు 2400 మంది పోలీసులు, 1150 మంది విజిలెన్స్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని అన్నారు. వివిధ విభాగాల సమన్వయంతో ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నట్లు వారు వెల్లడించారు. తిరుమల, తిరుపతిలో 5 భాషల్లో భక్తులకు అర్థమయ్యేలా 400 ప్రచార బోర్డులు ఏర్పాటు. రేడియో బ్రాడ్ కాస్టింగ్ ద్వారా 5 భాషల్లో వైకుంఠ ద్వార దర్శనాలపై అవగాహన కల్పించామని అన్నారు. తిరుమలలో విద్యుత్ దీపాలంకరణపై భక్తులు విశేష ప్రశంస వచ్చిందన్నారు. తిరుమలలో టీటీడీ విజిలెన్స్, పోలీసులు సమన్వయంతో భక్తులకు ఇబ్బంది కలగకుండా బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తిరుమలలో నీటి కొరత లేకుండా నిరంతరాయం భక్తులకు నీటి సరఫరా చేశామని అన్నారు. ఈ పది రోజుల్లో 33 లక్షల మంది భక్తులకు అన్న ప్రసాదాల పంపిణీ జరిగిందన్నారు. గత వైకుంఠ ద్వార దర్శనాలతో పోల్చితే ఈసారి 9.29 లక్షల మంది భక్తులకు అదనంగా అన్న ప్రసాదాలు పంపిణీ చేశామని అన్నారు. తొలి మూడు రోజులు టోకెన్ కలిగిన భక్తులకే దర్శనం కల్పించడం జరిగిందన్నారు. దర్శన క్యూ లైన్లు, రోడ్లు, మరుగుదొడ్ల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ పరిశుభ్రతకు పెద్దపీట వేశామన్నారు. ఈ సందర్భంగా టీటీడీ




యంత్రాంగంతో సమన్వయం చేసుకుని చక్కటి సేవలు అందించిన పోలీస్ యంత్రాంగం, జిల్లా యంత్రాంగం, ఏపీఎస్ ఆర్టీసీ, శ్రీవారి సేవకులు, ఇతర విభాగాలు, మీడియా ప్రతినిధులకు ఛైర్మన్ ధన్యవాదాలు తెలియజేశారు.టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ తిరుమలలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ అనుబంధ ఆలయాల్లో కూడా గతంలో కంటే అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారని చెప్పారు. గత వైకుంఠ ఏకాదశి రోజు 7 లక్షలకు పైగా దర్శించుకుంటే ఈసారి 12 లక్షలకు పైగా భక్తులు దర్శించుకున్నారని తెలిపారు. టీటీడీ భక్తుల కోసం చేస్తున్న సౌకర్యాలను చూసి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తు న్నారని చెప్పారు. అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ వివిధ విభాగాల మధ్య సమన్వయంతో సమయాన్ని సరైన విధంగా వినియోగించుకోవడంతో అనుకున్న దానికన్నా అదనంగా దర్శన సమయం సమకూరడంతో మరింత మంది భక్తులకు సౌకర్యవంతంగా దర్శనం చేయించేందుకు అవకాశం ఏర్పడిందని తెలిపారు. టీటీడీ బోర్డు సభ్యులు నరేష్, శాంతారామ్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరా యుడు, సీవీఎస్వో మురళీకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

# కోల్‌కతాలో ఇడి దాడులకు నిరసన

**• హోంమంత్రి అమిత్ షా నివాసం ముందు టిఎంసి ఆందోళన**

**న్యూఢిల్లీ,జనవరి 9:** కోల్‌కతాలో ఈడీ దాడులను ఖండిస్తూ టీఎంసీ ఎంపీలు ఢిల్లీలోని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కార్యాలయం ముందు నిరసనలు చేపట్టారు. శుక్రవారం ఉదయం టీఎంసీ ఎంపీలు డెరెక్ ఓబ్రెయిన్, శతాబ్ది రాయ్, మహువా మొయిత్రా, కీర్తి ఆజాద్‌తో పాటు మరికొంతమంది నిరసనలు చేపట్టారు. అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేయటం మొదలెట్టారు. పోలీసులు రంగంలోకి దిగి వారిని అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, ఎంపీలకు మధ్య తోపులాట జరిగింది. పోలీసులు అతి కష్టం మీద వారిని అక్కడి నుంచి పార్లమెంట్ స్ట్రీట్ పీఎస్‌కు తరలించారు. రాజకీయ కన్‌స్టలెన్సీ సంస్థ ఐప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో గురువారం



ఈడీ సోదాలు నిర్వహించింది. కోల్‌కతాలోని ఆయన నివాసంలో ఈడీ సోదాలు జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అక్కడకు చేరుకున్నారు. ఈడీ తీరును ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. ఈ సందర్భంగా మమతా మీడియాతో మాట్లాడుతూ.. 'మా ఐటీ సెల్ చీఫ్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. మా పార్టీకి సంబంధించిన దస్త్రాలు, హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మా పార్టీ అభ్యర్థుల వివరాలు వాటిలో ఉన్నాయి. వాటిని వెనక్కు తీసుకున్నారని అన్నారు. మా పార్టీకి సంబంధించిన డాక్యుమెంట్లను ఈడీ తీసుకోవచ్చా నేను ఇలాగే బీజేపీ ఆఫీసుకు వెళితే పరిస్థితి ఏమిటి ఓటర్ జాబితా సమగ్ర సవరణ పేరిట ఇప్పటికే 5 లక్షల మంది పేర్లను తొలగించారు. కేవలం ఎన్నికలు జరగనున్నాయనే ఇలా చేస్తున్నారు'.. అంటూ మండిపడ్డారు. కాగా, కేంద్రం రాజకీయ లబ్ది కోసం ఈడీని అస్త్రంగా వాడుతోందని టీఎంసీ పార్టీ నేతలు అంటున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు సైతం పెడుతున్నారు.

# 11 సిక్సర్లు, 8 ఫోర్లు, 68 బంతుల్లో 133 పరుగులు





టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. గురువారం రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో చండీగఢ్‌తో జరిగిన విజయ్ హజారే ట్రోఫీ (ఎలైట్ గ్రూప్ బి) మ్యాచ్‌లో పాండ్యా మరోసారి ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. మైదానం నలుమూలలా సిక్సర్ల వర్షం కురిపిస్తూ ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. కేవలం 31 బంతుల్లోనే 75 పరుగులు చేసి, బరోడా జట్టు భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. టాస్ గెలిచిన బరోడా జట్టుకు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బలు తగిలాయి. కేవలం 11 పరుగులకే 2 కీలక వికెట్లు కోల్పోయి జట్టు కష్టాల్లో పడింది. ఆ సమయంలో క్రీజులోకి వచ్చిన ప్రియాన్షు మోలియాతో కలిసి పాండ్యా ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. 6వ నంబర్ బ్యాటర్‌గా బరిలోకి దిగిన హార్దిక్, మొదట్లో కాస్త నిదానంగా ఆడినా, కుదురుకున్నాక మాత్రం బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 19 బంతుల్లోనే తన అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. హార్దిక్ పాండ్యా ఆడిన ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో మొత్తం 9 భీకరమైన సిక్సర్లు, 2 ఫోర్లు ఉన్నాయి. అంటే 75 పరుగుల్లో 62 పరుగులు కేవలం బౌండరీల రూపంలోనే వచ్చాయి. అతని స్ట్రైక్ రేట్ 241.94గా నమోదైంది. గత మ్యాచ్‌లో విదర్భపై 68 బంతుల్లోనే 133 పరుగులు (11 సిక్సర్లు, 8 ఫోర్లు) చేసిన పాండ్యా, అదే ఊపును ఈ మ్యాచ్‌లోనూ కొనసాగించాడు. ప్రియాన్షు మోలియాతో కలిసి 5వ వికెట్‌కు 90 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పి బరోడాను పటిష్ట స్థితిలో నిలిపాడు. ఒకవైపు పాండ్యా విధ్వంసం సృష్టిస్తుంటే.. మరోవైపు ప్రియాన్షు మోలియా క్లాసిక్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. 106 బంతుల్లో 103 పరుగులు చేసి జట్టుకు పటిష్టమైన పునాది వేశాడు. హార్దిక్ అవుట్ అయిన తర్వాత వికెట్ కీపర్ బ్యాటర్ జితేష్ శర్మ రంగప్రవేశం చేశాడు. పాండ్యా వదిలిన చోటు నుంచే జితేష్ మొదలుపెట్టాడు. కేవలం 33 బంతుల్లోనే 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 73 పరుగులు బాదాడు. మోలియా, జితేష్ కలిసి 6వ వికెట్‌కు కేవలం 57 బంతుల్లోనే 106 పరుగులు జోడించడంతో బరోడా స్కోరు 350 మార్కును దాటి, చివరకు 391 వద్ద నిలిచింది. న్యూజిలాండ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు ముందు హార్దిక్ పాండ్యా ఇంతటి భీకర ఫామ్‌లో ఉండటం భారత జట్టుకు సానుకూల అంశం. వైట్ బాల్ క్రికెట్‌లో తానే అసలైన మ్యాచ్ విన్నర్ అని పాండ్యా మరోసారి నిరూపించుకున్నాడు. బ్యాటింగ్‌లోనే కాకుండా బౌలింగ్‌లోనూ 10 ఓవర్లు వేసి 3 వికెట్లు తీయడం అతని ఫిట్‌నెస్‌కు నిదర్శనం. గాయాల నుంచి కోలుకుని పూర్తి స్థాయి ఆల్‌రౌండర్‌గా పాండ్యా చూపిస్తున్న ఈ ప్రదర్శన చూసి అభిమానులు ఖుషీ అవుతున్నారు.

# నేను రోహిత్‌ను కెప్టెన్ అనే అంటాను



ఐసీసీ ఛైర్మన్ జై షా.. టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఓ కార్యక్రమంలో రోహిత్‌ను జై షా కెప్టెన్ అంటూ పిలిచారు. అతడిని కేవలం కెప్టెన్ అని మాత్రమే పిలుస్తాననడంతో హిట్‌మ్యాన్ చిరునవ్వులు చిందించాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అయితే రోహిత్ శర్మ ఇప్పటికే టెస్టు, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికి కేవలం వన్డేల్లోనే కొనసాగుతున్న విషయం తెలిసిందే. 'మన కెప్టెన్ ఇక్కడే ఉన్నాడు. నేను అతడిని కెప్టెన్ అని మాత్రమే పిలుస్తాను. రోహిత్(=శీష్ట్రత్ వాష్ట్రుతీమ్రు) నాకు ఎప్పటికీ కెప్టెనే. అతడు టీమిండియాకు రెండు ఐసీసీ ట్రోఫీలందించాడు. 2023 ప్రపంచ కప్ టోర్నీలో భారత జట్టు వరుసగా పది మ్యాచుల్లో విజయం సాధించింది. అభిమానుల హృదయాలు గెలుచుకుంది. కానీ కప్‌ను మాత్రం సొంతం చేసుకోలేకపోయింది. నేను ఫిబ్రవరి 2024లో ఓ విషయం చెప్పాను. వచ్చే వరల్డ్ కప్‌లో మనం ట్రోఫీతో పాటు అభిమానుల హృదయాలను గెలుచుకోబోతున్నాం' అని జై షా(జీుఎ వాష్ట్రుప్త) ఆ కార్యక్రమంలో అన్నారు. రోహిత్ శర్మ డిసెంబర్ 2021లో టీమిండియా వన్డే జట్టు పగ్గాలు అందుకున్నాడు. అతడి సారథ్యంలో 56 మ్యాచులు ఆడిన భారత జట్టు రికార్డు స్థాయిలో 42 విజయాలను సొంతం చేసుకుంది. 12 వన్డేల్లో ఓటమి పాలైంది. ఒక మ్యాచ్ టై కాగా మరో మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. రోహిత్ నాయకత్వంలో టీమిండియా 2018లో ఆసియా కప్ సొంతం చేసుకుంది. 2023 వన్డే వరల్డ్ కప్‌లో అజేయంగా ఫైనల్ వరకు దూసుకెళ్లింది. 2025లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని అందుకుంది. రోహిత్ శర్మ కేవలం వన్డేల్లోనూ కాదు.. టీ20 ఫార్మాట్‌లోనూ విజయవంతమైన కెప్టెన్‌గా రికార్డ్ సృష్టించాడు. 62 మ్యాచులకు గాను 49 టీ20ల్లో టీమిండియా విజయం సాధించింది.

# చరిత్ర సృష్టించిన రుతురాజ్ గైక్వాడ్




టీమిండియా బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో అద్భుత ప్రదర్శనలు చేస్తున్నాడు. మహారాష్ట్ర కెప్టెన్‌గా ఉన్న రుతురాజ్.. దేశవాళీ క్రికెట్‌లో ఓ సంచలన రికార్డు నెలకొల్పాడు. ఈ టోర్నీలో భాగంగా గోవాతో జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ 134 పరుగులతో అద్భుత సెంచరీ చేశాడు. ఈ సెంచరీతో విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో అత్యధిక సెంచరీలు (15) చేసిన బ్యాటర్‌గా ఆ జట్టుకే చెందిన అంకిత్ బావ్నే రికార్డును సమం చేశాడు. ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన గైక్వాడ్(=బ్బతీుయ +ుఅనిఋుస) 131 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 134 పరుగులు సాధించాడు. ఇది ఈ సీజన్‌లో అతడికి రెండో సెంచరీ. అతడి ఇన్నింగ్స్ వల్లే మహారాష్ట్ర నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 249 పరుగుల స్కోరు చేయగలిగింది. మరోవైపు వన్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన అంకిత్ బావ్నే డకౌట్‌గా వెనుదిరిగాడు. అయితే రుతురాజ్ విజయ్ హజారేలో కేవలం 59 ఇన్నింగ్స్‌ల్లోనే 15 సెంచరీల మైలురాయిని అందుకోవడం విశేషం. అంకిత్ బావ్నే ఈ రికార్డు కోసం వందకు పైగా మ్యాచ్‌లు ఆడాడు. ఈ జాబితాలో రుతురాజ్, బావ్నేల తర్వాత స్థానాల్లో కర్ణాటక సూపర్ జోడీ దేవదత్ పడిక్కల్, మయాంక్ అగర్వాల్ (13 సెంచరీలు) ఉన్నారు. ముఖ్యంగా పడిక్కల్ ప్రస్తుత సీజన్‌లోనే నాలుగు సెంచరీలతో చెలరేగి ఆడాడు. ఇలాగే కొనసాగితే రుతురాజ్ రికార్డుకు బ్రేక్ పడే అవకాశం లేకపోలేదు. ఆశ్చర్యం ఏంటంటే.. స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్, రోహిత్ శర్మ, సౌరవ్ గంగూలీ, ఎంఎస్ ధోని వంటి భారత వన్డే దిగ్గజాలు కూడా విజయ్ హజారే ట్రోఫీలో ఈ రికార్డు దరిదాపుల్లోకి రాలేదు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు కెప్టెన్‌గా ఉన్న రుతురాజ్‌ను న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ఎంపిక చేయకపోవడం అందరినీ ఆశ్చర్యం కలిగించింది. దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుత సెంచరీతో ఆకట్టుకున్న విషయం తెలిసిందే. అయినా న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు రుతురాజ్‌ను పక్కన పెట్టడం చర్చనీయాంశమైంది.

# మీ హెూమ్ లోన్ తీరిపోయిందా? అయితే మర్చిపోకుండా ఈ పని పూర్తి చేయండి!






హెూమ్ లోన్ పూర్తిగా చెల్లించిన తర్వాత, వెంటనే రిలాక్స్ అవ్వకుండా కొన్ని ముఖ్యమైన పనులు పూర్తి చేయాలి. పూర్తి యాజమాన్య హక్కులు పొందడానికి బ్యాంకు నుండి ఆస్తి పత్రాలు తిరిగి తీసుకోవడం, నో డ్యూస్ సర్టిఫికేట్ పొందడం, రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆస్తి తనఖాను తొలగించడం తప్పనిసరి. కొన్ని సంవత్సరాలు ఎంతో కష్టపడి చాలా మంది హెూమ్ లోన్ కడుతూ ఉంటారు. మొత్తానికి హెూమ్ లోన్ తీర్చేసి హమ్మయ్యా అనుకుంటారు. అయితే వెంటనే రిలాక్స్ అవ్వకుండా కొన్ని ముఖ్య మైన పనులు పూర్తి చేయాలి. ఎందుకంటే హెూమ్ లోన్ ముగిసినప్పటికీ మీకు వెంటనే ఆస్తిపై యాజమాన్య హక్కు లభించదుకొన్ని సంవత్సరాలు ఎంతో కష్టపడి చాలా మంది హెూమ్ లోన్ కడుతూ ఉంటారు. మొత్తానికి హెూమ్ లోన్ తీర్చేసి హమ్మయ్యా అనుకుంటారు. అయితే వెంటనే రిలాక్స్ అవ్వకుండా కొన్ని ముఖ్యమైన పనులు పూర్తి చేయాలి. ఎందుకంటే హెూమ్ లోన్ ముగిసినప్పటికీ మీకు వెంటనే ఆస్తిపై యాజమాన్య హక్కు లభించదు. హెూమ్ లోన్ అనేది చాలా కాలం పాటు ఉండే పెద్ద లోన్. ఇందులో బ్యాంకింగ్ నుండి చట్టపరమైన వరకు అనేక విషయాలు ఉన్నాయి. హెూమ్ లోన్ పూర్తి అయిన తర్వాత ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. హెూమ్ లోన్ అనేది చాలా కాలం పాటు ఉండే పెద్ద లోన్. ఇందులో బ్యాంకింగ్ నుండి చట్టపరమైన వరకు అనేక విషయాలు ఉన్నాయి. హెూమ్ లోన్ పూర్తి అయిన తర్వాత ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాంహెూమ్ లోన్ తీసుకునేటప్పుడు బ్యాంకు మీ ఆస్తి అసలు పత్రాలను వారి వద్ద ఉంచుకుంటుంది. ఇందులో టైటిల్ డీడ్, సేల్ డీడ్, లోన్ అగ్రిమెంట్, పవర్ ఆఫ్ అటార్నీ, లింక్ వంటి పత్రాలు ఉంటాయి. అటువంటి పరిస్థితిలో, లోన్ ముగిసిన తర్వాత, మీరు మొదట మీ ఆస్తి అన్ని పత్రాలను బ్యాంకు నుండి తీసివేయాలి. నిబంధనల ప్రకారం గృహ రుణం ముగిసిన 15 రోజుల్లోపు బ్యాంకులు అన్ని పత్రాలను తిరిగి ఇస్తాయి. హెూమ్ లోన్ తీసుకునేటప్పుడు బ్యాంకు మీ ఆస్తి అసలు పత్రాలను వారి వద్ద ఉంచుకుంటుంది. ఇందులో టైటిల్ డీడ్, సేల్ డీడ్, లోన్ అగ్రిమెంట్, పవర్ ఆఫ్ అటార్నీ, లింక్ వంటి పత్రాలు ఉంటాయి. అటువంటి పరిస్థితిలో, లోన్ ముగిసిన తర్వాత, మీరు మొదట మీ ఆస్తి అన్ని పత్రాలను బ్యాంకు నుండి తీసివేయాలి. నిబంధనల ప్రకారం గృహ రుణం ముగిసిన 15 రోజుల్లోపు బ్యాంకులు అన్ని పత్రాలను తిరిగి ఇస్తాయి. నో డ్యూస్ సర్టిఫికేట్.. దీనిని మీరు లోన్ ముగిసిన తర్వాత బ్యాంకు నుండి పొందాలి. ఈ సర్టిఫికేట్ మీరు బ్యాంకుకు మొత్తం రుణాన్ని చెల్లించారని రుజువు చేస్తుంది. ఈ సర్టిఫికేట్ లో లోన్ మొత్తం, ఆస్తికి సంబంధించిన అన్ని సమాచారాన్ని కలిగి ఉంటు ంది. నో డ్యూస్ సర్టిఫికేట్.. దీనిని మీరు లోన్ ముగిసిన తర్వాత బ్యాంకు నుండి పొందాలి. ఈ సర్టిఫికేట్ మీరు బ్యాంకుకు మొత్తం రుణాన్ని చెల్లిం ారని రుజువు చేస్తుంది. ఈ సర్టిఫికేట్ లో లోన్ మొత్తం, ఆస్తికి సంబ ధించిన అన్ని సమాచారాన్ని కలిగి ఉంటుంది. గృహ రుణం తీసుకు నేటప్పుడు, బ్యాంకు మీ ఆస్తిని తనఖా పెడుతుంది, అంటే బ్యాంకుకు మీ ఆస్తిపై హక్కు ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, రుణం ముగిసిన తర్వాత, మీరు రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి మీ ఆస్తిపై బ్యాంకు హక్కు ను తీసివేయాలి, ఆ తర్వాత మీకు ఆస్తిపై హక్కు ఉంటుంది. గృహ రుణం తీసుకునేటప్పుడు, బ్యాంకు మీ ఆస్తిని తనఖా పెడుతుంది, అంటే ు మీ ఆస్తిపై హక్కు ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, రుణం ముగిసిన తర్వాత, మీరు రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి మీ ఆస్తిపై బ్యాంకు హక్కును తీసివేయాలి, ఆ తర్వాత మీకు ఆస్తిపై హక్కు ఉంటుంది.

# 5 స్టాక్స్‌తో రూ. 4 కోట్లు ఉద్యోగంతో పన్లేదిక.



స్టాక్ మార్కెట్ అంటేనే చాలామందికి డబ్బు పోతుందనే భయం ఉంటుంది. అయితే లక్ష రూపాయలతో స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ మొదలుపెట్టి.. సరైన అవగాహనతో లక్షలు, కోట్లు సంపాదించవచ్చునని బిజినెస్ నిపుణులు అంటున్నారు. స్టాక్ మార్కెట్‌లో 90 శాతం మంది డబ్బు కోల్పోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. మార్కెట్‌ను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం, సరైన జ్ఞానం లేకపోవడం ఇందుకు ప్రధాన కారణాలని బిజినెస్ నిపుణుడు గణేష్ కుమార్ అట్లూరి అన్నాడు. స్టాక్ మార్కెట్ అంటే వ్యాపారంపై వ్యాపారం చేయడమని, కంపెనీల వ్యాపాం న్ని మనం అర్థం చేసుకోవాలని సూచించాడు. చాలామంది పెట్టుబడి దారులు దీర్ఘకాలిక ఆలోచనతో వచ్చినా, తక్కువ సమయంలోనే రోజువా రీ ట్రేడింగ్‌కు మారి భావోద్వేగాలకు లోనవుతారని వివరించాడు. స్టాక్ మార్కెట్‌లో దీర్ఘకాలిక పెట్టుబడులు చాలా ఎక్కువగా ఉంటాయని.. మీరు ఏ పొలిటికల్ లీడర్ లేదా పలువురు సెలబ్రిటీల పోర్ట్‌ఫోలియోలు చూసినా.. అలాగే ఏస్ ఇన్వెస్టర్లను గమనించినా.. వారంతా ఇప్పుడు ధనవంతులుగా మారారు. 20-30 సంవత్సరాల క్రితం కొన్న స్టాక్స్‌ను అట్టిపెట్టుకోవడం ద్వారా ఈ సంపదను సంపాదించారని చెప్పుకొచ్చాడు. ఎణఖీజ బ్యాంక్, ఇన్ఫోసిస్, ుజూ, టైటాన్, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్, విప్రో లాంటి స్టాక్స్ కూడా ఒకప్పుడు తక్కువ ధరలో ఉండి, కాలక్రమేణా భారీగా పెరిగాయని చెప్పాడు. స్టాక్ కొనే ముందు, ఆ కంపెనీ, అది పనిచేసే రంగం వృద్ధి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవాలని సూచించాడు. బ్యాంకింగ్ రంగం వంటి పెద్ద సెక్టార్లలో వృద్ధికి ఎక్కువ అవకాశం ఉంటుందని అన్నాడు. కోవిడ్ సమయంలో తన కుమార్తె డీమ్యాట్ ఖాతాలోని రూ. 2.75 లక్షల విలువైన స్టాక్స్‌ను(డిక్సన్ టెక్నాలజీస్, లారస్ ల్యాబ్స్ లాంటివి) అమ్మేయడంతో ఇప్పుడు రూ. 75 లక్షల విలువైన పోర్ట్‌ఫోలియోను కోల్పోయానని అతడు తెలిపాడు. మంచి స్టాక్స్‌ను కొన్నప్పుడు పానిక్ అవ్వకూడదనేది కచ్చితంగా నేర్చుకోవాల్సిన పాఠం అని చెప్పుకొచ్చాడు.

# పండగ వేళ అందనంత స్థాయికి నాటుకోడి ధరలు.



చికెన్ ధరలు తగ్గనంటున్నాయి. ఇప్పటికే బాయిలర్ చికెన్ ధరలు అమాంతం పెరిగాయి. కేజీ చికెన్ ధర రూ.320 వరకు పెరిగాయి. వీటికి పోటీగా నాటుకోళ్ల ధరలు కూడా ఆకాశాన్నంటున్నాయి. పండుగ వేళ ఏకంగా కేజీ నాటుకోడి రూ.2,500 వరకు పెరిగింది. సంక్రాంతి పండుగ వస్తుండటంతో తెలుగు రాష్ట్రాల్లో నాటుగోళ్లకు ఫుల్ డిమాండ్ పెరిగింది. పండుగ సందర్భంగా ప్రజలు మాంసం ఎక్కువ తింటూ ఉంటారు. బాయిలర్ చికెన్ కంటే నాటుకోడి చికెన్ తినేందుకు ఆసక్తి చూపిస్తారు. అలాగే పండుగ సందర్భంగా కనుమ రోజు గ్రామ దేవతలకు నాటుకోళ్లను మొక్కులుగా చెల్లిస్తారు. అలాగే ఇంటికొచ్చే అతిథులకు నాటుకోళ్లతో రకరకాల వంటకలు వడ్డిస్తారు. దీంతో ప్రతీసారి సంక్రాంతి పండుగ సమయంలో నాటుకోళ్లకు బాగా డిమాండ్ ఉండటంతో వీటి ధరలు విపరీతంగా పెరుగుతూ ఉంటాయి. సాధారణ రోజుల్లో కేజీ రూ.వెయ్యి ఉండే నాటుకోడి ధర.. పండుగ సమయాల్లో రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు ఉంటుంది. ఈ సారి చికెన్ రేట్లు పెరగడం, నాటుకోళ్లను పెంచేవారు గ్రామాల్లో తగ్గిపోవడంతో వీటి ధర మరింతగా పెరిగింది. కేజీ నాటుకోడి రూ.2 వేలుప్రస్తుతం సంక్రాంతి డిమాండ్ దృష్ట్యా కేజీ నాటుకోడి ధర రూ.2 వేల నుంచి రూ.2,500 వరకు పలుకుతోంది. నాటుకోళ్లను పెంచేవాళ్లు తగ్గిపోవడంతో వీటి ఉత్పత్తి తగ్గిపోయింది. దీని వల్ల డిమాండ్ ఎక్కువగా ఉండటంతో నాటుకోళ్ల ధర భారీగా పలుకుతోంది. కేజీ మటన్ రూ.800 పలుకుతుండగా.. దానికి మించి నాటుకోళ్ల ధర ఉండటం విశేషం. పండక్కి నాటుకోడి మాంసం తినడం ఒక సంప్రదాయంగా భావిస్తారు. ఇక గ్రామాల్లోనే కాదు పట్టణాల్లో కూడా నాటుకోడి ధరలు పెరిగాయి. కేజీ రూ.వెయ్యి వరకు చేరుకుంది. గ్రామాల్లో నాటుకోళ్లు దొరక్కపోవడంతో ఎక్కడ దొరుకుతాయో అని తెలిసినవారిని ఆరా తీస్తున్నారు. పుంజు కంటే పెట్టలను కొనుగోలు చేసేందుకు పోటీ పడుతున్నారు. వైరస్ ప్రభావంతో ఎఫెక్ట్ఇటీవల కోళ్లు వైరస్ బారిన పడి మరణిస్తున్నాయి. నాటుకోళ్లకు కూడా ఈ వైరస్‌లు సోకి మృత్యువాత పడుతున్నాయి. దీంతో పల్లెల్లో కోళ్లను పెంచేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. దీని వల్ల కూడా వాటి రేట్లు పెరుగుతున్నాయి. అటు పండుగ కారణంగా సరఫరా ఎక్కువగా ఉండటంతో బాయిలర్ చికెన్ ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుతం కేజీ స్కిన్‌లెస్ ధర రూ.320గా ఉంది. పండుగ సమయాల్లో రూ.350 వరకు కూడా చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో పండక్కి చికెన్ ముద్ద నోట్లోకి వెళ్లాలంటే ఖర్చు ఎక్కువ పెట్టాల్సిందే.

శనివారం,
జనవరి 10, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# ది రాజా సాబ్ మూవీ రివ్యూ






మూవీ రివ్యూ: ది రాజా సాబ్ నటీనటులు: ప్రభాస్, నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ది కుమార్, సంజయ్ దత్, జరినా వహాబ్ తదితరులుసినిమాటోగ్రాఫర్: ఫలని కార్తీక్ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావుసంగీతం: తమన్నిర్మాత: టీజీ విశ్వప్రసాద్దర్శకుడు: మారుతిప్రభాస్ సినిమా అంటేనే అంచనాలు ఆకాశంలో ఉంటాయి. అందులోనూ హారర్ ఫ్యాంటసీ జానర్ కావడంతో 'ది రాజా సాబ్ణపై ఆసక్తి ఇంకా పెరిగింది. మరి ఈ సినిమా ఆ అంచనాలను అందుకుందా..? ఈ కాన్సెప్ట్ ప్రేక్షకులను మెప్పించిందా రివ్యూలో చూద్దాం.కథజమీందారీ వైభవాన్ని, ఆస్తులను కోల్పోయి సాదాసీదా జీవితం గడుపుతున్న యువకుడే రాజు అలియాస్ రాజా సాబ్ (ప్రభాస్). అల్జీమర్స్ వ్యాధితో బాధపడుతున్న తన నానమ్మ గంగమ్మ (జరీనా వాహబ్) బాగోగులు చూసుకోవడమే రాజు ప్రపంచం. అయితే గంగమ్మ మాత్రం గతం తాలూకు జ్ఞాపకాల్లోనే జీవిస్తుంటుంది. తన యవ్వనంలో అమ్మవారి ఆభరణాలు వెతికి తెస్తానని వెళ్లిన తన భర్త కనకరాజు (సంజయ్ దత్) ఎప్పటికైనా తిరిగి వస్తాడని ఆమె వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో అనుకోకుండా తాత ఫోటో కంటపడటంతో, ఆయన్ని వెతికి పట్టుకునేందుకు రాజు హైదరాబాద్ బయలుదేరుతాడు. ఈ అన్వేషణలో ఉండగానే బెస్సి (నిధి అగర్వాల్)ని చూసి తొలిచూపులోనే ప్రేమలో పడతాడు. కానీ ఆమెకు తన ప్రేమను వ్యక్తపరిచే లోపే భైరవి (మాళవిక మోహనన్) కథలోకి ఎంటర్ అవుతుంది. అసలు హైదరాబాద్ వచ్చిన రాజుకు ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? కనకరాజుకు, గంగరాజు (సముద్రఖని)కు మధ్య ఉన్న వైరం ఏంటి..? చివరికి రాజు తన తాత ఆచూకీ కనుక్కున్నాడా..? తన నానమ్మ నిరీక్షణకు తెరదించి.. తాతను ఆమె దగ్గరకు చేర్చగలిగాడా? అనే విషయాలు తెలియాలంటే వెండితెరపై చూడాల్సిందే.కథనం:'ది రాజా సాబ్ణ కోసం ఎంచుకున్న పాయింట్ చాలా బలంగా ఉంది. ఒక ఇంట్రెస్టింగ్ హారర్ ఫ్యాంటసీ కాన్సెప్ట్ ఇది. కానీ, పేపర్ మీద ఉన్నంత స్ట్రాంగ్‌గా తెరమీదకు రాలేదనిపిస్తుంది. రైటింగ్ చాలా చోట్ల తేలిపోయింది. ముఖ్యంగా స్క్రీన్ ప్లే ఒక ఫ్లోలో కాకుండా.. అక్కడక్కడా అతికించినట్లుగా అనిపించడం సినిమాకు పెద్ద మైనస్. కొన్ని సీక్వెన్స్ లు బాగున్నా, ఓవరాల్ గా సినిమాను నిలబెట్టడంలో డైరెక్షన్ టీమ్ ఇంకాస్త శ్రద్ధ పెట్టాల్సింది. కాకపోతే వింటేజ్ ప్రభాస్ ను గుర్తు చేసేలా ఆయన ఎనర్జీ లెవెల్స్ ఉన్నాయి. ముఖ్యంగా హీరోయిన్స్ తో వచ్చే రొమాంటిక్ సీన్స్ లో ప్రభాస్ ఈజ్ కనిపించింది. అలాగే కొన్ని సీన్స్ లో ఒకప్పటి రెబల్ స్టార్ కనిపించదు.ఇక మారుతి విషయానికి వస్తే.. ఉన్నది లేనట్లు.. లేనిది ఉన్నట్లు ఏదో మాయ చేయాలని చూసినా వర్కవుట్ అవ్వలేదు. ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్ తీసుకున్నా.. అంతే ఆసక్తికరంగా చెప్పడంలో ఎక్కడో మిస్ ఫైర్ అయింది రాజా సాబ్. ఫస్ట్ 10 నిమిషాలు చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. మంచి సీన్‌తో బ్రేక్ ఇచ్చాడు మారుతి. సెకండాఫ్ అంతా కోటలోనే సాగుతుంది. ఫస్టాఫ్‌తో పోలిస్తే సెకండాఫ్ పర్లేదు.. కొన్ని సీన్స్ ఎంజాయ్ చేయొచ్చు. చివరి అరగంట సినిమా అంతా హెల్యూజినేషన్ చుట్టూ తిరుగుతుంది. సినిమా మొత్తం ఒక ఎత్తు అయితే.. చివరి 25 నిమిషాలు మరో ఎత్తు. క్లైమాక్స్ ఎపిసోడ్ ను చాలా సాలిడ్ గా ఎగ్జిక్యూట్ చేశారు. అక్కడ నేనొక్కడినే సినిమా గుర్తుకొస్తుంది. రొటీన్ గా కాకుండా కొత్తగా ట్రై చేసిన హారర్ ఫ్యాంటసీ ఐడియా ఇది. అయితే కథనం అంత గ్రిప్పింగ్ గా లేదు, అక్కడక్కడా సాగదీసినట్లు అనిపిస్తుంది. దానికి తోడు ట్రైలర్ లో చూపించి ఆసక్తి రేకెత్తించిన 'ముసలి గెటప్ణ సినిమాలో లేకపోవడం పెద్ద డిసప్పాయింట్మెంట్. అది మేజర్ మిస్‌స్టెప్ అని చెప్పొచ్చు.నటీనటులు:చాలా కాలం తర్వాత ప్రభాస్ ను ఇంత ఎనర్జిటిక్ గా చూడటం ఫ్యాన్స్ కు పండగలాంటి వార్త. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ రిఫ్రెషింగ్ గా ఉంది. ఇక నిధి అగర్వాల్ తో ప్రభాస్ కెమిస్ట్రీ స్క్రీన్ మీద చాలా బాగా వర్కౌటఅనిపిస్తుంది. దానికి తోడు ట్రైలర్ లో చూపించి ఆసక్తి రేకెత్తించిన ' అయ్యింది. వీరిద్దరి కాంబినేషన్ సీన్స్ ఆకట్టుకుంటాయి. మాళవిక మోహనన్, రిద్దీ కుమార్ పర్లేదు. సంజయ్ దత్ విలనిజం బాగా పండించాడు. జరినా వహాబ్ నాన్నమ్మ పాత్ర బాగుంది. మిగిలిన పాత్రలు ఓకే.టెక్నికల్ టీం:తమన్ అందించిన మ్యూజిక్ సినిమాను ముందుకు నడిపించడంలో హెల్ప్ అయ్యింది. అక్కడక్కడా లౌడ్ మ్యూజిక్ వినిపించింది. కానీ విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో మాత్రం మిశ్రమ స్పందన వస్తుంది. కొన్ని చోట్ల గ్రాఫిక్స్ బాగున్నా, కొన్ని కీలక సన్నివేశాల్లో మాత్రం తేలిపోయాయి. క్వాలిటీ విషయంలో ఇంకాస్త కేర్ తీసుకోవాల్సింది. ఎడిటింగ్ ఇంత నిడివి ఉండాల్సింది కాదు. మారుతి హారర్ లో కొత్త కాన్సెప్ట్ ట్రై చేశాడు.

# సందీప్‌రెడ్డి వంగాకి మాటిచ్చిన ప్రభాస్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు. ఆయన నటించిన లేటెస్ట్ హర్రర్ కామెడీ ఎంటర్టైనర్ 'ది రాజా సాబ్ణ జనవరి 9న సంక్రాంతి కానుకగా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న ప్రమోషన్లలో ప్రభాస్ పంచుకుంటున్న ఆసక్తికర విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా తన సినిమాల గురించి ఆయన చేసిన ఒక షాకింగ్ రివీల్ ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.ప్రస్తుతం 'ది రాజా సాబ్ణ విడుదల పనుల్లో బిజీగా ఉన్న ప్రభాస్, రీసెంట్‌గా డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగతో కలిసి ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ ఇంటర్వ్యూలో ప్రభాస్ తన వ్యక్తిగత అలవాట్లు, సినిమా విడుదల సమయంలో తన ఫీలింగ్స్ గురించి ఓపెన్ అయ్యారు. కోట్లాది మంది అభిమానులు ప్రభాస్ సినిమా వస్తుందంటే మొదటి రోజే థియేటర్ల వద్ద పండగ చేసుకుంటారు. కానీ, ప్రభాస్ మాత్రం తన సినిమాలను మొదటి రోజు థియేటర్లో చూడరని తెలిసి ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు.వారం రోజుల తర్వాతే .సాధారణంగా ఏ హీరో అయినా తన సినిమా పట్ల ప్రేక్షకుల స్పందన ఎలా ఉందో తెలుసుకోవడానికి మొదటి రోజే థియేటర్లకు వెళ్తుంటారు. కానీ ప్రభాస్ మాత్రం ఇప్పటివరకు తన కెరీర్‌లో ఏ ఒక్క సినిమాను కూడా ఫస్ట్ డే థియేటర్లో చూడలేదట. సినిమా విడుదలైన వారం రోజుల తర్వాత, థియేటర్లలో రద్దీ తగ్గాక ప్రశాంతంగా సినిమా చూస్తానని ఆయన వెల్లడించారు. ఈ విషయం విన్న సందీప్ రెడ్డి వంగ ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. ప్రభాస్ ఉ సందీప్ రెడ్డి వంగ కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్ణ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.ఈ సినిమా విషయంలో సందీప్ రెడ్డి ప్రభాస్ కు ఒక గట్టి కండిషన్ పెట్టారు. "రాజా సాబ్ వరకు ఓకే కానీ, స్పిరిట్ సినిమాను మాత్రం మీరు ఖచ్చితంగా మొదటి రోజే థియేటర్లో చూడాలి" అని సందీప్ కోరారు. దానికి ప్రభాస్ నవ్వుతూ సమాధానం ఇస్తూ.. ఖచ్చితంగా 'స్పిరిట్ణ విషయంలో ఆ అలవాటును మార్చుకుంటానని, మొదటి రోజే సినిమా చూస్తానని ప్రామిస్ చేశారు.2027 సంక్రాంతికి 'స్పిరిట్ణ.'స్పిరిట్ణ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రభాస్‌ను పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా చూపిస్తోంది. ఇందులో ప్రభాస్ సరసన త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది. నవంబర్ చివరి వారం నుండి షూటింగ్ ప్రారంభమైన ఈ చిత్రం ఎనిమిది భాషల్లో విడుదల కానుంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను 2027 సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదల చేయడానికి చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. టీ సిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఇండియన్ సినిమా హిస్టరీలోనే ఒక మైలురాయిగా నిలుస్తుందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి, రేపు విడుదల కాబోతున్న 'ది రాజా సాబ్ణ రికార్డులు సృష్టిస్తుందని ఆశిస్తూనే, 'స్పిరిట్ణ కోసం ఇప్పటి నుండే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

# సినిమాలు, యాడ్స్‌తోనే కాదు




కర్ణాటకలోని కొడగు జిల్లాకు చెందిన ఆ కన్నడ కస్తూరి, సినిమా రంగంలో అనతి కాలంలోనే అగ్ర కథనాయికగా ఎదిగారు. అయితే తాజాగా ఆమె తన సొంత జిల్లాలో అత్యధిక ఆదాయపు పన్ను చెల్లించిన వ్యక్తిగా వార్తల్లో నిలిచారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మూడు త్రైమాసికాలకు గానూ ఆమె ఏకంగా రూ. 4.69 కోట్ల పన్ను చెల్లించి అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. ఒక నటిగా సంపాదిస్తూనే, ప్రభుత్వానికి పన్ను చెల్లించడంలోనూ నంబర్ వన్ స్థానంలో నిలిచి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.కిరిక్ పార్టీ నుంచి గ్లోబల్ స్టార్ వరకు..కొడగు జిల్లా విరాజ్‌పేటకు చెందిన కన్నడ ముద్దుగుమ్మ రష్మిక మందన్నా 'కిరిక్ పార్టీ'తో తన సినీ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత 'చలో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై, 'గీత గోవిందం'తో ఓవర్ నైట్ స్టార్‌డమ్ తెచ్చుకున్నారు. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో అగ్ర హీరోల సరసన నటిస్తూ బిజీగా గడుపుతున్నారు. స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతూనే జిల్లాలోనే టాప్ టాక్స్ పేయర్‌గా నిలవడం విశేషం.కేవలం నటనలోనే కాదు, ఫిట్‌నెస్ విషయంలోనూ ఈ భామ ఎంతో క్రమశిక్షణతో ఉంటారు. షూటింగ్‌లతో ఎంత బిజీగా ఉన్నా రోజుకు కనీసం గంటన్నర పాటు వ్యాయామం చేయడం ఆమె దినచర్యలో భాగం. ఆమె ఎక్కువగా కిక్ బాక్సింగ్, స్కిప్పింగ్ , యోగాకు ప్రాధాన్యత ఇస్తారు. ఇక కెరీర్ పరంగా చూస్తే, 2025 ఆమెకు గోల్డెన్ ఇయర్ అని చెప్పాలి.ఇప్పటికే 'పుష్ప 2'తో సంచలనం సృష్టించిన ఈ ముద్దుగుమ్మ, ప్రస్తుతం 'సికందర్ణ వంటి భారీ చిత్రాల్లో నటిస్తున్నారు. వీటితో పాటు 2026లో విడుదల కానున్న 'పుష్ప 3', 'మైసా' వంటి చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటడానికి సిద్ధమయ్యారు. గ్లామర్ పాత్రలే కాకుండా, 'చావా' వంటి చారిత్రాత్మక చిత్రాల్లో వీరనారిగా కనిపించి తనలోని వైవిధ్యమైన నటిని ప్రేక్షకులకు పరిచయం చేశారు.పెళ్లి కబురు వచ్చేసింది..ఇక రష్మిక వ్యక్తిగత జీవితం గురించి ఎప్పుడూ ఏదో ఒక వార్త వైరల్ అవుతూనే ఉంటుంది. ముఖ్యంగా టాలీవుడ్ సెన్సేషనల్ హీరో విజయ్? దేవరకొండతో ఈమె ప్రేమలో ఉన్నారనే ప్రచారం ఎప్పటి నుంచో ఉంది. వీరిద్దరి నిశ్చితార్థం హైదరాబాద్‌లోని విజయ్? నివాసంలో అత్యంత సన్నిహితుల మధ్య జరిగిందని సమాచారం. అయితే తాజాగా సోషల్ మీడియాలో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, 2026 ఫిబ్రవరి 26న వీరిద్దరూ వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారు.రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ ప్యాలెస్ వేదికగా అత్యంత వైభవంగా ఈ పెళ్లి జరగనుందని వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఇరు కుటుంబాలు ఏర్పాట్లు ప్రారంభించినట్లు తెలుస్తోంది. సరైన సమయంలో ఈ విషయం గురించి వెల్లడిస్తానని ఆ భామ ఇప్పటికే హింట్ ఇచ్చారు. మరి ఈ 'క్రష్ణ జోడీ పెళ్లిపీటలెక్కే ఆ క్షణం కోసం అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.

## మాస్ రాజా సినిమా పై బోలెడన్ని ఆశలు పెట్టుకున్న ఆషిక రంగనాథ్



కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అమిగోస్ అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది ముద్దుగుమ్మ ఆషిక రంగనాథ్. తొలి సినిమాతోనే తన అందంతో అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈ సినిమా విజయం సాదించపోయినా ఈ అమ్మడికి మంచి మార్కులు పడ్డాయి. ఆతర్వాత కింగ్ నాగార్జునతో నా సామీరంగ సినిమాలో నటించింది. ఈ సినిమాలో తన నటనతో కట్టిపడేసింది ఆషిక రంగనాథ్. ఈ సినిమా ఓ మోస్తరు విజయం సాధించింది. ఆతర్వాత ఆషిక రంగనాథ్ కు ఆఫర్స్ పెరిగాయి. ఆతర్వాత కింగ్ నాగార్జునతో నా సామీరంగ సినిమాలో నటించింది. ఈ సినిమాలో తన నటనతో కట్టిపడేసింది ఆషిక రంగనాథ్. ఈ సినిమా ఓ మోస్తరు విజయం సాధించింది. ఆతర్వాత ఆషిక రంగనాథ్ కు ఆఫర్స్ పెరిగాయి. ప్రస్తుతం ఈ అమ్మడు వరుస అవకాశాలతో దూసుకుపోతుంది. ఈ క్రమంలోనే మాస్ మహారాజ రవితేజ నటిస్తున్న భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.ప్రస్తుతం ఈ అమ్మడు వరుస అవకాశాలతో దూసుకుపోతుంది. ఈ క్రమంలోనే మాస్ మహారాజ రవితేజ నటిస్తున్న భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్ , టీజర్ సినిమాపై అంచనాలను పెంచేయి. అలాగే రీసెంట్ గా వచ్చిన ట్రైలర్ సినిమా పై భారీ హైప్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో ఆషిక రంగనాథ్ గ్లామరస్ రోల్ లో కనిపించనుందని తెలుస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్ , టీజర్ సినిమాపై అంచనాలను పెంచేయి. అలాగే రీసెంట్ గా వచ్చిన ట్రైలర్ సినిమా పై భారీ హైప్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో ఆషిక రంగనాథ్ గ్లామరస్ రోల్ లో కనిపించనుందని తెలుస్తుంది. ఈ సినిమాపై ఆషిక రంగనాథ్ భారీ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో పాటు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న విశ్వంభర సినిమాలోనూ నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. కాగా సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది క్రేజీ ఫోటోలను పంచుకుంటుంది. ఈ సినిమాపై ఆషిక రంగనాథ్ భారీ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో పాటు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న విశ్వంభర సినిమాలోనూ నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. కాగా సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది క్రేజీ ఫోటోలను పంచుకుంటుంది.

# దళపతి విజయ్ 'జన నాయగణ్ణ విడుదలపై ఉత్కంఠ.




తమిళ చిత్ర పరిశ్రమలో తిరుగులేని మాస్ ఫాలోయింగ్ ఉన్న స్టార్ హీరో దళపతి విజయ్. 'జన నాయగన్' విజయ్ పొలిటికల్ ఎంట్రీకి ముందు చేస్తున్న చివరి చిత్రం కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. జనవరి 9న థియేటర్లలో సందడి చేయాల్సిన ఈ యాక్షన్ డ్రామా, ఆఖరి నిమిషంలో వాయిదా పడటం ఇండస్ట్రీని కుదిపేస్తోంది. సెన్సార్ బోర్డు నుండి క్లియరెన్స్ రాకపోవడమే దీనికి ప్రధాన కారణమని నిర్మాణ సంస్థ స్పష్టం చేసింది. అయితే ఈ జాప్యం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి.రికార్డ్ స్థాయిలో టికెట్ల అమ్మకాలఈ సినిమా క్రేజ్ ఎలా ఉందంటే, అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అయిన కొద్దిసేపటికే 'బుక్ మై షో' వంటి ప్లాట్‌ఫామ్స్ షేక్ అయ్యాయి. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో ఈ సంక్రాంతికి అత్యధిక టికెట్లు అమ్ముడైన చిత్రంగా ఇది సరికొత్త రికార్డు సృష్టించింది. కానీ ఇప్పుడు విడుదల వాయిదా పడటంతో బుక్ చేసుకున్న వారందరికీ డబ్బులు వెనక్కి ఇచ్చే ప్రక్రియ మొదలైంది. భారతీయ సినిమా చరిత్రలోనే ఇది అతిపెద్ద రీఫండ్ అని విశ్లేషకులు చెబుతున్నారు. సుమారు 5 లక్షల మందికి పైగా ప్రేక్షకులకు రూ. 20 కోట్ల మొదటిసారి.సెన్సార్ బోర్డులో అసలేం జరిగిందిసెన్సార్ కమిటీలోని నలుగురు సభ్యులు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ, ఒక సభ్యుడు మాత్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ చైర్మన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో సర్టిఫికెట్ జారీ ప్రక్రియ నిలిచిపోయింది. సినిమాలోని కొన్ని సన్నివేశాలు రాజకీయంగా సెన్సిటివ్‌గా ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారం ఇప్పుడు మద్రాస్ హైకోర్టు మెట్లెక్కింది.సెన్సార్ బోర్డు నిర్ణయాన్ని సవాలు చేస్తూ చిత్ర యూనిట్ కోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో ఆ స్టార్ హీరో తరపున ప్రముఖ న్యాయవాది, లోకనాయకుడు కమల్ హాసన్ మేనల్లుడు సతీశ్ పరాశరణ్ వాదనలు వినిపిస్తున్నారు. సెన్సార్ అడ్డంకులను తొలగించి సినిమాను వీలైనంత త్వరగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చట్టపరమైన పోరాటం జరుగుతోంది. సంక్రాంతి బరి నుంచి దాదాపు తప్పుకున్న జన నాయగన్ థియేటర్లలో ఎప్పుడు సందడి చేస్తారోనని అభిమానుల నుంచి సినీ ప్రేమికుల వరకు అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పనిమనిషిని నమ్మితే నిలువునా ముంచేసింది..



షార్ట్ ఫిలిమ్స్ ద్వారా చాలా మంది సినిమాల్లోకి అడుగుపెడుతున్నారు. అలా వచ్చి ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు నటుడు ప్రసాద్ బెహరా. కమిటీ కుర్రాళ్లు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. అలాగే ఇటీవల మిత్రమండలి అనే సినిమాతో ప్రేక్షకులను అలరించారు ప్రసాద్ బెహరా.. ప్రసాద్ బెహరా ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన విడాకుల గురించి అలాగే జీవితంలో తనకు ఎదురైన ఓ షాకింగ్ సంఘటన గురించి పంచుకున్నారు ప్రసాద్.మహేష్, పవన్ కళ్యాణ్ అలా.. ప్రభాస్ ఇలా..! స్టార్ హీరోల త్వరగా నమ్మే తన స్వభావం వల్ల తాను గతంలో ఎలా ఇబ్బందులు పడ్డాడో వివరించారు. తన ప్రసాద్ ఒంటరితనాన్ని అనుభవిస్తున్న రోజుల్లో, ఒక పనిమనిషిని నియమించుకున్నారట. ఆమెకు జీతంగా నెలకు 3000 రూపాయలు అడిగితే, ప్రసాద్ దానికి రెట్టింపు, అంటే 6000 రూపాయలు ఇస్తానని చెప్పారట. ఆమె పని గిన్నెలు కడగడం, ఇల్లు శుభ్రం చేయడం మాత్రమే కాకుండా, ప్రసాద్‌తో కబుర్లు చెప్పి, ఒంటరితనాన్ని దూరం చేయడమే ప్రధానంగా ఉండేది. పనిమనిషిని "అక్కా" అని ఆప్యాయంగా పిలిచేవార ప్రసాద్. ప్రసాద్ ఆమె పట్ల చూపిన ఉదారత కేవలం జీతంతో ఆగిపోలేదు.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com